సందేశ కార్యకలాపాలకై మార్గదర్శక సూత్రాలు

రచన
ముహమ్మద్ ఇఖ్బాల్ ముల్లా

అనువాదం
ముహమ్మద్ రఫీక్

అమిత దయామయుడు, అమేయ కారుణ్యశీలి అయిన అల్లాహ్ పేరుతో...

తొలిపలుకు

ప్రస్తుత మీఖాత్ (సంస్థాగత కాల పరిమితి)లో జమాఅతె ఇస్లామీ హింద్ కేంద్ర పాలసీ మరియు ప్రోగ్రామ్ వెలుగులో సందేశ కార్యకలాపాలకు సంబంధించి సందేశ విభాగం తరపున ఈ చిరు పుస్తకం మీ కరకమలాలలో సమర్పించబడుతోంది.

క్రింద పేర్కొనబడిన అంశాల ద్వారా జమాఅత్ సభ్యులు, జమాఅత్ తో ముడిపడి ఉన్న వ్యక్తుల కొరకు కొన్ని వ్యక్తిగత, సామూహిక మార్గదర్శక సూత్రాలను స్పష్టపరిచే ప్రయత్నం జరిగింది.

1 'నాందీ ప్రస్తావన' లో సందేశం లక్ష్యాలలోనూ, మైండెసెట్ లోనూ తీసుకురావలసిన మార్పు గురించి చర్చించడం జరిగింది.

2 సందేశ సంబంధిత వ్యక్తిగత కార్యకలాపాలు సూచించబడ్డాయి.

3 సందేశ సంబంధిత సామూహిక కార్యక్రమాలు పేర్కొనబడ్డాయి.

4. సందేశ ప్రదాతలను రూపొందించడం, వారికి శిక్షణను అందించడానికి సంబంధించిన సలహాలు, సూచనలు పొందుపరచబడ్డాయి.

ఇస్లామీయ సందేశ ప్రచారానికి సంబంధించి గతంలో వైజ్ఞానికంగా, ఆలోచనాత్మకంగా, సైద్ధాంతికంగా శిక్షణకు సంబంధించిన పలు కార్యక్రమాలు క్యాంపస్ వర్గాలలో ఏర్పాటు చేయబడుతూ వచ్చాయి. మున్ముందు సైతం జమాఅత్ శ్రేయోభిలాషుల మానసికాభివృద్ధి దృష్ట్యా వీటి అవసరం ఇన్షా అల్లాహ్ మిగిలే ఉంటుంది. జమాఅత్ కార్యకర్తలు సందేశానికి సంబంధించిన ఆచరణాత్మక కార్యకలాపాలలోనూ నిమగ్నులయి గడిపారు. ఈ చిన్న పుస్త

కంలో ముఖ్యంగా ఆచరణాత్మక కార్యకలాపాల మీద దృష్టి కేంద్రీకరించ బడింది. ప్రస్తుత మీఖాత్‌లో జమాఅత్ కార్యకర్తలు మరియు సభ్యుల ద్వారా బాహ్యక్షేత్రం (ఫీల్డ్)లో సందేశ కార్యకలాపాలకు మనం ఎక్కువగా ప్రాధాన్యతను ఇవ్వవలసి ఉంటుంది. దృష్టిని సారించదగిన మరొక విషయమేమిటంటే పూర్వం వలె ముస్లిం సమాజాన్ని క్రమానుగతంగా సహజమైన శైలిలో సందే శాన్ని ఇచ్చేందుకై త్వరగా సిద్ధం చేయాలి. ధర్మసందేశ ప్రచారం కొరకై జరిగే ప్రయత్నాలను విస్తృతపరిచేందుకై ఆధునిక ప్రసార సాధనాలను, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియాను వినియోగించుకోవాలి. ఈ కార్యం మన కొరకు వివిధ స్థాయిలలో ప్రత్యేకంగా దృష్టిని సారించవలసిన విషయం కావాలి.

సభ్యులు తమ సాంవత్సరిక వ్యక్తిగత ప్రణాళికను రూపొందించుకునే సమయంలో ఈ పుస్తకంలో పేర్కొనబడిన సందేశానికి సంబంధించి వ్యక్తి గతంగా నిర్వహించవలసిన కార్యాల వివరణ ద్వారా ప్రయోజనం పొందాలి. స్థానిక యూనిట్లు తమ నాలుగు సంవత్సరాల ప్రణాళికను రూపొందించుకునే సమయంలో ఈ పుస్తకంలో పేర్కొనబడిన కార్యక్రమాల వివరణ ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

ముహమ్మద్ ఇఖ్‌బాల్ ముల్లా,
సెక్రటరీ, సందేశ విభాగం.

ముందుమాట

మీ చేతిలోనున్న ఈ చిరు పుస్తకం జమాఅతె ఇస్లామిహింద్ సందేశ విభాగ కార్యదర్శి ఇక్బాల్ ముల్లా రచించారు. ఇందులో సందేశ కార్యకర్తల కోసం కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించారు. గతంలో ఈ అంశంపై పలు పుస్తకాలు ప్రచురించబడ్డాయి. అయినప్పటికీ వాటిలో చర్చించని విషయాలు ఇందులో తెలిపారు. పరిచయాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, ఫోల్డర్లు, ఈద్‌మిలాప్, బుక్ ఫెయిర్, బుక్‌స్టాల్‌ల ద్వారా ఇస్లాం సందేశాన్ని ముస్లిమేతరులకు అందించే విధానాన్ని ఆచరణాత్మ కంగా వివరించారు. ఇస్లామీయ సందేశ ప్రచారానికి గతంలో పలు పుస్త కాలు ప్రచురితమయినప్పటికీ రచయిత ఈ పుస్తకంలో ఆచరణయోగ్య మైన కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. ఇంకా ఈ పుస్తకంలో సందేశప్రదాతల సంస్కరణ, శిక్షణకోసం సలహాలు, సూచనలు రూపొం దించబడ్డాయి. తోటి సోదరులకు ఇస్లాం సందేశం అందజేయడం ముస్లిముల బాధ్యత. ఇస్లాం సందేశ కార్యాన్ని నెరవేర్చేందుకు ఈ చిరుపుస్తకం ఎంతో దోహదం చేస్తుందని ఆశిస్తున్నాను.

ముహమ్మద్ సాదిక్ అహ్మద్,
సందేశ విభాగ కార్యదర్శి
జమాఅతె ఇస్లామి హింద్ ఆం.ప్ర.

హైదరాబాద్
తేది: 30-10-2009

చదవండి ఒక వారం
చదువుతారు ప్రతి వారం

సహజీవన భావనల పావురాయి
గీతురాయి
వారపత్రిక

GEETURAI WEEKLY

Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad - 500 002.
Ph.: 24564583

అమిత దయామయుడు, అమేయ కారుణ్యశీలి అయిన అల్లాహ్ పేరుతో...

సందేశ కార్యం మన వ్యక్తిగత, సామూహిక బాధ్యత

నాందీప్రస్తావన

జమాఅతె ఇస్లామీ హింద్ ఈ దేశంలో గత 66 సంవత్సరాలుగా సత్యధర్మ సంస్థాపన లక్ష్యాన్ని సాధించేందుకై కృషి చేస్తూ వస్తోంది. భారతదేశం వంటి ఎక్కువ మతాలను, భాషలను, సంస్కృతులను కలిగి ఉండే బహుళ సమాజంలో ధర్మసంస్థాపన అనే గమ్యానికి చేరేందుకై సందేశమొక్కటే ఏకైక మార్గం.

వాస్తవానికి స్థాయిపరంగా ముస్లింలు అల్లాహ్ వైపుకు పిలిచే సందేశ ప్రదాతలయితే సోదర భారతీయులు సందేశగ్రహీతలనే విషయం జమాఅత్ సంబంధీకులకు తెలుసు. కొన్ని సమస్యలు, క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ దేశంలో సందేశ ప్రచారం కొరకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయి. అలాగే సందేశమిచ్చేందుకై లెక్కించలేనన్ని అవకాశాలున్నాయి. ఒకవేళ వాటి ద్వారా ప్రయోజనం పొందలేకపోయినట్లయితే అది ఏమరుపాటుకు, నిర్లక్ష్యధోరణికి, లోపభూయిష్టతకు తార్కాణమవుతుంది.

జమాఅతె ఇస్లామీకు చెందిన నాలుగు సంవత్సరాల మీఖాత్ సంబంధిత పాలసీ మరియు ప్రోగ్రామ్‌లో ఇస్లామీయ సమాజం, సామాజిక, దేశీయ, అంతర్జాతీయ సమస్యలు, సామాజిక సేవ, శిక్షణ, నిర్వహణ మొదలైన అంశాలున్నాయి. వాటిలో సందేశానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడింది. కనుక ఈ ప్రాధాన్యత కేవలం మన పాలసీ మరియు ప్రోగ్రామ్, ఖుర్ఆన్ పాఠం, హదీసు

పాఠం మరియు ప్రసంగాల వరకే పరిమితం కాకుండా మన ఆచరణకు కూడా ఇవ్వబడాలి. అనగా జమాఅత్ తో ముడిపడి ఉన్నవారంతా కార్యక్షేత్రంలో పనిచేసే సందేశ ప్రదాతలుగా రూపొందాలి. 'సందేశం' అనేది వారి కార్యకలాపాలకు చెందిన సమగ్రమైన అంశం కావాలి. జమాఅత్‌లో వ్యక్తిగతంగానూ, సామాజికంగానూ సందేశం కొరకు మన శక్తులను, వనరులను, మన సమయంలో ఎక్కువభాగాన్ని కేటాయించాలి. సందేశ ప్రచారాన్ని ముఖ్యమైన కార్యంగా భావించి నిర్వహించాలి. సందేశ కార్యంలో ఎంత వేగంగా పురోగమిస్తామో 'ధర్మసంస్థాపన' అనే మన గమ్యం అంత త్వరగానే చేరువవుతుంది.

క్రింద సందేశ ప్రచారానికి సంబంధించిన వ్యక్తిగత, సామూహిక విధానాలు లేదా కార్యకలాపాల వివరాలు పేర్కొనబడ్డాయి. జమాఅత్‌తో ముడిపడి ఉన్నవారు, ముఖ్యంగా జమాఅత్ బాధ్యులకు వాటిని సునిశితంగా అధ్యయనం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతోంది. అలాగే ప్రతిచోటా జమాఅత్‌తో సంబంధాన్ని కలిగియున్నవారిని ఈ దిశగా మళ్ళించాలి. జమాఅత్ సంబంధీకులలో వీలయినంత ఎక్కువమంది సందేశ ప్రదాతలుగా రూపొందాలి. అలాగే ప్రతి యూనిట్‌లోనూ సందేశానికి సంబంధించిన కార్యకలాపాలను ఎక్కువగా నిర్వహించేందుకై ప్రయత్నించాలి. జమాఅత్ బాధ్యులు ప్రతి స్థాయిలోనూ సందేశ సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షించాలి. అలాగే వారు జమాఅత్‌తో అనుసంధానించబడి ఉన్నవారిని ఈ దృష్ట్యా సమీక్షించాలి కూడా. అంతేగాకుండా ముస్లింలను ఈ కార్యకలా పాలన్నింటిలోనూ క్రమక్రమంగా ప్రతి స్థాయిలోనూ ఆచరణాత్మకంగా పాల్గొనేలా చేసేందుకై ప్రయత్నించాలి.

లక్ష్యాలు

కేంద్రస్థాయి లక్ష్యాలు

- సోదర భారతీయులకు చెందిన ఎంపిక చేయబడిన రాజకీయ, ధార్మిక, సామాజిక, విద్యా రంగాలకు చెందిన నాయకులకవరకు సందేశాన్ని

చేరవేసేందుకై ప్రయత్నించాలి. ఖుర్‌ఆన్, హదీసులు, దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర గ్రంథాన్ని, ఎంపిక చేయబడిన పుస్తకాల సెట్‌ను వారికి అందజేయాలి.

- సోదర భారతీయులకు చెందిన ఎంపిక చేయబడిన ప్రభావాత్మక వ్యక్తులకు, మేధావులకు, పాత్రికేయులకు ఇస్లాం ధర్మాన్ని పరిచయం చేయాలి. ఖుర్‌ఆన్, హదీసులు, దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర గ్రంథంతో కూడిన పుస్తకాల సెట్‌ను వారికి అంద జేయాలి.
- సంక్షిప్తశైలిలో సోదర భారతీయులకు చెందిన ఉన్నత శ్రేణి వర్గాలకు సందేశాన్ని అందించే బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తించగల, సందేశ ప్రదాతలకు శిక్షణను, మార్గదర్శకత్వాన్ని అందజేయగల ఉన్నతస్థాయి సందేశ ప్రదాతలను రూపొందించాలి.
- ముఖ్యంగా జమాఅత్ సభ్యులు, సాధారణంగా జమాఅత్‌తో ముడిపడి ఉన్నవారు ఫీల్డ్‌లో ఆచరణాత్మక సందేశ ప్రదాతలై పనిచేయాలి.
- ముస్లింలలో సందేశానికి సంబంధించిన సర్వసామాన్య చైతన్యాన్ని రగుల్కొల్పేందుకై ఇస్లామీయ పండితుల, ఇమాముల, మేధావుల సహాయాన్ని పొందాలి.
- ప్రస్తుత యుగంలో రాజుకుంటున్న పలు అంశాల విషయంలో ఇస్లామీయ దృక్పథాన్ని, ఇస్లామీయ విలువలను పరిచయం చేసే వ్యక్తులను సిద్ధం చేయాలి. ఎలక్ట్రానిక్ మీడియా సహాయాన్ని పొందాలి. తద్వారా ఇస్లామీయ సకారాత్మక దిశగా సోదర భారతీయులకు చెందిన ఉన్నత వర్గాలలో చర్చనీయాంశమయ్యేందుకు అవకాశముంటుంది.

మైండ్‌సెట్

సాధారణంగా అందరూ అనుకునే విధంగా సందేశ కార్యం అంత కష్టం కాదు. దాని విషయంలో జనించే ఆసక్తి పట్ల, మాధుర్యం పట్ల ఆ మార్గంలో కొంతదూరం పయనించిన వ్యక్తికి మాత్రమే అవగాహన ఉంటుంది. ఆ తర్వాత అల్లాహ్ సహాయం ఎంతగా లభిస్తుందంటే సందేశ ప్రదాత ఆ మార్గంలో ముమ్ముందుకే సాగిపోతాడు. మరొక వాస్తవమేమిటంటే సందేశ గ్రహీతలు సందేశం మరియు సందేశ ప్రదాతల పట్ల విముఖులయి లేరు. వారు సత్యాన్ని అన్వేషిస్తూ తిరుగుతున్నారు. ప్రతిచోటా స్వయంకల్పిత దైవత్వపు ప్రకటనలు చేసేవారి వద్ద దైవాన్ని పొందేందుకై వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతారు. కానీ వారికి దేవుడు లభించకపోవడమే కాకుండా వారి సత్యపిపాస, అభిలాష అలాగే మిగిలిపోతాయి. సందేశ గ్రహీతలకు సందేశాన్ని పరిచయం చేసిన ఫలితంగా సందేశ ప్రదాతకు లభ్యమయ్యే ప్రేమానురాగాలలోనూ, గౌరవాభిమానాలలోనూ పురోగతి సంభవిస్తుంది. వారు సందేశ ప్రదాతను గౌరవనీయ దృక్కులతో చూస్తారు. వారు ' ముస్లింల వద్ద ఖుర్‌ఆన్ ఉంది. వారు దేవుని ఏకత్వం పట్ల విశ్వాసం కలవారు లేదా ఇస్లాం ధర్మాన్ని విశ్వాసం కలవారు, దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) అనుయాయులు. కానీ వారు మాకు ఖుర్‌ఆన్‌ను అందజేయరు, దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రను పరిచయం చేయకపోవడమే కాకుండా ఇస్లామీయ బోధనలను అందజేయరు' అని ఫిర్యాదు చేస్తారు. కనుక ఎప్పుడయినా సందేశ ప్రదాత అటువంటి ప్రయత్నం చేసినప్పుడు వారు సంతోషిస్తూ ఖుర్‌ఆన్ బోధనలు మరియు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర అనేవి ఎంత ఉన్నతమైనవిగా, పవిత్రమైనవిగా ఉన్నాయోనని సంభ్రమాశ్చర్యాలను వ్యక్తం చేస్తారు. సందేశ గ్రహీతలు ఇస్లామీయ సందేశం, ఖుర్‌ఆన్ మరియు దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రల పట్ల అవగాహనను పొందేందుకై ఎదురుచూస్తూ ఉంటారనే వాస్తవాన్ని కూడా సందేశ ప్రదాత

దృష్టిలో ఉంచుకోవాలి. సందేశ గ్రహీతల విషయంలో ముందునుంచే ఏర్పరు చుకోబడి ఉన్న మన మానసిక వైఖరిని మార్చుకోవలసిన అవసరముంది.

సోదర భారతీయులు వాస్తవానికి ఇస్లాంకు శత్రువులు కారు. కొన్ని సందర్భాలలో ఇస్లాం మరియు ముస్లింల పట్ల శత్రుత్వ వైఖరి కూడా వ్యక్తమవుతూ ఉంటుంది. కానీ అది ఒక పరిమితమైన, తాత్కాలికమైన స్థితి అయి ఉంటుంది. వారిలో అధిక సంఖ్యాకులు శాంతికాముకులు, సజ్జనులు, మానవతాప్రియులయి ఉంటారు. వర్గవైషమ్యాలను రేకెత్తించే, ఫాసిస్టు ఆలోచనాధోరణిని కలిగి ఉండే వ్యక్తులు చాలా తక్కువ సంఖ్యలోనే ఉంటారు. ఆ అల్పసంఖ్యాక వర్గం యొక్క పరిస్థితి ఏమిటంటే ఒకవేళ వారికి చేరువై ఇస్లాంను పరిచయం చేసినట్లయితే వారు ప్రభావితులవుతారు. అలాగే వారు తమకు తెలిసిన విషయాలను వినవలసిందిగా ఒత్తిడి చేయడానికి బదులు వారికి తెలుపబడిన విషయాలను స్వీకరించకపోయినప్పటికీ కనీసం సరయిన విగా ఒప్పుకుంటారు. సందేశ గ్రహీతలకు సంబంధించిన ముఖ్యమైన విషయ మేమిటంటే వారు సందేశానికి సంబంధించిన వివరణలను తెలుసుకున్న తర్వాత వారి హృదయాలలో నుంచి ద్వేషం, పక్షపాత ధోరణి మొదలయినవి క్రమంగా అంతరిస్తాయి. అలాగే వారు సందేశ ప్రదాతలను నమ్మడం మొదలుపెడతారు.

'ఇస్లాం, ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) అందరి కొరకు' అనే విషయాన్ని, 'అందరి కొరకు పంపబడిన, అందరూ హక్కును కలిగియున్న అనుగ్రహం అందరికీ లభించాలి' అనే వాస్తవాలను సందేశ ప్రదాత నిత్యం గుర్తుంచుకోవాలి. ఎవరిలోనయితే ఈ విషయాలు ముందునుంచే ఉంటాయో వారే ఈ బాధ్యతను నిర్వర్తించాలి. ఆ అనుగ్రహాల నుంచి మానవులను దూరంగా ఉంచడానికి ప్రతిఫలంగా ఇహలోకంలోనూ శిక్ష విధించబడే అవకాశముంది. అలాగే పరలోక శిక్ష గురించి ఆలోచిస్తూ భయకంపితులవ్వాలి.

'సందేశ కార్యనిర్వహణ' అనే బాధ్యతను నెరవేర్చడంలో సందేశ ప్రదాత ఎంతవరకు బాధ్యుడు? సందేశ ప్రదాత పలు సందర్భాలలో తాను కలుసుకునే సందేశ గ్రహీతలకు ఇస్లాం, దేవుని ఏకత్వం (తౌహీద్), దైవదౌత్యం (రిసాలత్) మరియు మానవ సమానత్వం అనే విషయాలను గురించి సమగ్రమైన రీతిలో, సంపూర్ణంగా పరిచయం చేయాలని, వారి ఆచరణాత్మక అవసరాల గురించి వారికి తెలియజేయాలని, బహుదైవారాధన (షిర్క్) మరియు అసత్య మతాల వల్ల ఒనగూడే నష్టాలు, వాటి పారలౌకిక పర్యవసానాల గురించి వారికి తెలియజేయాలని ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర ద్వారా లభించే మార్గదర్శకత్వం ద్వారా మనకు తెలుస్తుంది. సందేశ గ్రహీత హృదయంలో విశ్వాసాన్ని జనింపజేసే బాధ్యత సందేశ ప్రదాతపై లేదు. సందేశ గ్రహీతను నరకాగ్ని నుంచి రక్షించేందుకై ప్రయత్నించడమే సందేశ ప్రదాత లక్ష్యం. సందేశ ప్రదాత సందేశ గ్రహీత జీవితపు చివరి శ్వాస వరకు, ఇంకా చెప్పాలంటే స్వయంగా తన జీవితం ముగిసిపోయేందుకై తన కృషిని కొనసాగిస్తాడు. సత్యధర్మ సందేశాన్ని సందేశ గ్రహీతకు అందజేయడమనేది సందేశ గ్రహీత పట్ల సందేశ ప్రదాతకు గల శ్రేయోభిలాషకు తార్కాణమవుతుందే తప్ప అది సందేశ గ్రహీతకు చేసిన సహాయం కాజాలదు. ఎందుకంటే సందేశాన్ని అందజేయడం సందేశ ప్రదాతపై అల్లాహ్ మోపిన బాధ్యత.

ఈ వాస్తవాల పట్ల సందేశ ప్రదాత స్పష్టమైన ఎరుకను కలిగి ఉండాలి. ముందునుంచే రూపొందించుకొని ఉన్న మైండ్‌సెట్ తో సందేశ మార్గంలో సందేశ ప్రదాత అడుగులు ముందుకు కదలజాలవు. కేవలం వ్యక్తిగతంగా నిర్వహించవలసిన సందేశ సంబంధిత కార్యకలాపాల వివరాలు రాబోయే పుటలలో ముందుగా ప్రస్తావించబడ్డాయి. ఈ దిశగా సందేశ ప్రదాత ఆచరణాత్మకంగా ముందడుగు వేసేందుకై సంపూర్ణంగా కృషి చేయాలి.

సందేశకార్యపు వ్యక్తిగత విధానాలు

వ్యక్తిగత పరిచయాలు - సందేశాత్మక కలయికలు

సందేశ కార్యంలో సందేశ ప్రదాత అన్నింటికంటే ముందుగా సందేశ గ్రహీతను పరిచయం చేసుకోవాలి. ఆ తర్వాత సందేశం ప్రాతిపదికన సంబంధాన్ని, స్నేహాన్ని కొనసాగించాలి. సందేశ గ్రహీత స్వయంగా తనను తాను పరిచయం చేసుకొని ఇస్లామీయ సందేశం విషయంలో ప్రశ్నలడుగుతూ సందేశ ప్రస్థానంలో తొలి అడుగు వేస్తాడనే అపోహకు సందేశ ప్రదాత గురికాకూడదు.

సందేశ గ్రహీతతో పరిచయం చేసుకోవడం సులభమే. దైనందిన జీవితంలో సోదర భారతీయులతో కలిసిమెలిసి గడపడం జరుగుతూనే ఉంటుంది. కనుక వారిలో నుంచే ఇద్దరు ముగ్గురు వ్యక్తులను ఎంపిక చేసుకోవాలి. ఉదాహరణకు పొరుగున లేదా వాడలో లేదా పనిచేసే స్థలంలో, ఆఫీసులో లేదా కార్ఖానా మొదలయినవాటిలో లేదా ఏదయినా కార్యక్రమంలో లేదా ఉత్సవంలో లేదా ప్రయాణ సందర్భంగా ఎవరితోనయినా కలుసుకోవడం జరగవచ్చు. పరిచయ ప్రారంభంలో పేరు, నివాసం, విద్య, వృత్తి, ఇంటికి సంబంధించిన పలు స్థూల విషయాలను గురించి సందేశ ప్రదాత, సందేశ గ్రహీతల మధ్య చర్చ ప్రారంభం కావచ్చు. ప్రారంభంలోనే నేరుగా ఇస్లాంపై చర్చ ప్రారంభం కాకపోయినా ఫర్వాలేదు. అయితే ఒకవేళ చర్చ జరిగితే మంచిది. సందేశ ప్రదాత సందేశ గ్రహీతలతో తన సంబంధాలను కొనసాగిస్తూ ఉండాలి. ఆ సంబంధాలు కొనసాగే కాలంలో ఇస్లాం, దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స), ఖుర్ఆన్ మొదలయినవాటిని పరిచయం చేయవచ్చు. సందేశ గ్రహీతలతో ఉత్తమ రీతిలో వ్యవహరించడాన్ని, నిస్వార్థంగా వారికి సేవలందించడాన్ని, వారితో సంబంధమున్న మానవ హక్కులను నెరవేర్చడాన్ని కొనసాగిస్తూనే ఉండాలి. చిన్న చిన్న ఫోల్డర్లను, పుస్తకాలను

అధ్యయనం చేసేందుకై సందేశ గ్రహీతలకు అందజేస్తూ ఉండాలి. సందేశ గ్రహీతకు ఏయే పుస్తకాలనయితే అందించడం జరుగుతుందో వాటిని సందేశ ప్రదాత స్వయంగా అప్పటికే అధ్యయనం చేసి ఉండాలి.

సందేశ ప్రదాత జీవితం - ఇస్లాం నమూనా

సందేశ కార్యాన్ని నిర్వహించే సందేశ ప్రదాత జీవితం ఇస్లాం యొక్క ఆచరణాత్మక నమూనాగా రూపొంది ఉండాలి. అతడి ప్రవర్తన, సుగుణాలు, వ్యవహారాలు, దైవభీతితో కూడిన వైఖరి, మృదుత్వం, సానుభూతి, ఉత్తమ వ్యవహార సరళి, సామాజిక సేవ, తోటి దాసుల హక్కులను నెరవేర్చే విధానం మొదలయినవి సందేశ గ్రహీతలను ఎంతగానో ప్రభావితం చేస్తాయి. సందేశ ప్రదాత జీవితపు నమూనా ద్వారా ప్రభావితులై సందేశ గ్రహీతలు సన్మార్గాన్ని పొందిన దృష్టాంతాలు ఎన్నో ఉన్నాయి.

స్థానిక కుటుంబాలతో సందేశాత్మక సంబంధాలు

సందేశ కార్యంలో కౌటుంబిక స్థాయిలో జరిగే కలయికలకు, సంబంధాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. చూడటానికి ఇది ఒక క్లిష్టమైన, విచిత్రమైన పనిగా కనిపిస్తుంది. కానీ ఈ పద్ధతిని అవలంబించడం జరిగిన చోటల్లా ఇది ఎంతో సులభమైన పని అని అవగతమయింది. అలాగే అది సందేశం విషయంలో అత్యుత్తమ ఫలితాలనిచ్చేదిగా నిరూపితమయింది.

ఏయే సందేశ గ్రహీతలతో వ్యక్తిగత సందేశాత్మక సంబంధాలున్నాయో వారి కుటుంబాలనే ఎంపిక చేసుకోవచ్చు. సందేశ ప్రదాత తన ఇంటి మహిళలకు సందేశ కార్యానికి సంబంధించిన ఆవశ్యక విషయాలను బోధించాలి. ఆ తర్వాతి దశలో రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తులు పరస్పరం కలుసుకోవడం, మాట్లాడుకోవడం ప్రారంభించాలి. పండుగలు మరియు ముఖ్యమైన సందర్భాలలో పరస్పరం కలుసుకోవడం, కలిసి భుజించడం, చిన్న చిన్న

బహుమతులను ఇచ్చిపుచ్చుకోవడం, చిన్న చిన్న ఫోల్డర్లను, పుస్తకాలను అందజేయడం, సంతోషకర, బాధామయ పరిస్థితులలో మరియు ముఖ్యమైన శుభకార్యాల సందర్భంలో పరస్పరం కలుసుకునే పరంపరను కొనసాగించ వచ్చు. కానీ రెండు విషయాలను తప్పకుండా గుర్తుంచుకోవాలి. ఒకటి ఇస్లామీయ హద్దులను, మర్యాదలను దృష్టిలో ఉంచుకోవడమయితే రెండవ విషయం బహుదైవారాధనకు సంబంధించిన కార్యాలలో పాలుపంచు కోకుండా జాగ్రత్తపడటం. స్థానిక కుటుంబాలతో కొనసాగించిన సంబంధాల పర్యవసానంగా ఒకవేళ సందేశ ప్రదాత సందేశ గ్రహీతల కౌటుంబిక సమస్యల పరిష్కారం విషయంలో సలహాలిచ్చే స్థాయిలో ఉన్నట్లయితే సలహాలివ్వాలి. దానివల్ల వారికి ఎంతగానో లాభం చేకూరుతుంది. బహిరంగంగా నిర్వహించ బడే సందేశ కార్యక్రమాలలో వారు కుటుంబసమేతంగా హాజరయ్యేలా చూడాలి.

ముఖ్యంగా పీడిత, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలను కలుసు కోవడం మీద, సంబంధాలను కొనసాగించడం మీద ప్రత్యేకంగా దృష్టిని సారిం చాలి. నాలుగైదు నెలల కాలపరిమితిలో ఒక్క కుటుంబాన్ని కలుసుకోవడం కష్టమేమీ కాదు. ఇస్లాంను పరిచయం చేయడం, ఇస్లాం పట్ల ఏర్పడిన అపోహ లను తొలగించడానికి సంబంధించిన మౌలిక కార్యాలలో పాలుపంచు కోవడంతో పాటు ఫోల్డర్లను పంపిణీ చేయడం కూడా ఈ సందేశ కార్యంలో సహాయకారి కాగలదు. సామాజిక సారూప్యత, శాంతీభద్రతల పరిరక్షణ, సందేశ ప్రదాతల కుటుంబాలలోని ధార్మిక వాతావరణం పట్ల సందేశ గ్రహీతల అవగాహన మొదలయినవి ఇటువంటి సంబంధాల వల్ల ఒనగూడే కొన్ని ప్రయోజనాలు.

ప్రతి కార్యకర్త మీఖాత్‌లో 4 నుంచి 5 స్థానిక కుటుంబాలతో సంబం ధాలను నెలకొల్పుకోవాలనే లక్ష్యాన్ని పెట్టుకోవాలి. ప్రారంభంలో సందేశ ప్రదాత కొంచెం సంకోచాన్ని, సంక్లిష్టతను ఎదుర్కోవచ్చు. సందేశ గ్రహీత

కుటుంబంతో ఏవిధంగా సంబంధాన్ని నెలకొల్పుకోవాలి? ఏవిధంగా మాట్లాడాలి? ఏవిధంగా సంబంధాన్ని పునరుద్ధరించుకోవాలి? వాస్తవానికి సోదర భారతీయులు మనం ఇదంతా చేయాలని స్వయంగా కోరుకుంటారు. మనం వారితో సంబంధాలను పెంపొందించుకోవడంతో వారు ఆనందిస్తారే తప్ప విముఖతను ప్రదర్శించరు. ఇంకా చెప్పాలంటే మనం వారిని కలుసుకోకపోవడం పట్ల, వారితో సంబంధాలను నెలకొల్పుకోకపోవడం పట్ల వారు ఫిర్యాదు చేస్తారు. మన నిస్వార్థమైన సందేశాత్మక వైఖరి వారిని ప్రభావితులను చేస్తుంది. కౌటుంబిక స్థాయిలో సంబంధాలను కలిగి ఉన్న ఫలితంగా మన సందేశాత్మక నడవడి ద్వారా, మన ఇళ్ళలో రాకపోకలు సాగించడం వల్ల ఇస్లామీయ వాతావరణం ద్వారా, స్థితిగతుల ద్వారా వారు గాఢంగా ప్రభావితులవుతారు. వారి జీవితాలు, ఇళ్ళు, కుటుంబాలు దైవారాధనకు దూరమయిన కారణంగా అసంతృప్తికి, మానసిక అశాంతికి గురవుతారు. ఒకవేళ సందేశ ప్రదాత సేవాభావంతో వారికి సంబంధించిన చిన్న చిన్న పనులు చేసిపెట్టినట్లయితే వారి పట్ల మన తరఫున వ్యక్తమయిన శ్రేయోభిలాష, సానుభూతి మొదలయినవి సందేశ కార్యంలో ఎంతగానో సహాయకారులవుతాయి.

ప్రయాణంలో సందేశం

ప్రయాణంలో ప్రభావవంతమైన రీతిలో సందేశ కార్యాన్ని నిర్వహించవచ్చు. సందేశ ప్రదాత ప్రయాణం కొరకు ఉపక్రమించినప్పుడు ప్రయాణంలో సోదర భారతీయులకు సందేశాన్ని అందజేయాలని సంకల్పించాలి. రెండు మూడు పుస్తకాలను, ఫోల్డర్లను కూడా వెంట ఉంచుకోవాలి. అతడు చేయవలసిందల్లా తనతో పాటు ప్రయాణించేవారిని పరిచయం చేసుకోవడమే. సందేశ ప్రదాత ముందుగా తనను తాను పరిచయం చేసుకోవాలి. ఆ తర్వాత కొంతసేపటికి పుస్తకాన్ని లేదా ఫోల్డర్లను అధ్యయనం చేసే నిమిత్తం ఇవ్వాలి. ఆ తర్వాత ఆ అధ్యయనం ప్రాతిపదికన సంభాషణను ప్రారంభించాలి. కొన్ని సందర్భాలలో కలిసి ప్రయాణించేవారి మధ్య ఏదో ఒక అంశం మీద సంభాషణ

లేదా చర్చ మొదలవుతుంది. అందులో సందేశ ప్రదాత సముచిత రీతిలో పాలుపంచుకొని ఇస్లామీయ దృక్కోణంలో తన భావాలను వెల్లడించాలి. నమాజ్ వేళ అయినప్పుడు సందేశ ప్రదాత నమాజ్ చదివినట్లయితే తోటి ప్రయాణీకులు నమాజ్ ను ఆసక్తితో పరిశీలిస్తారు. నమాజ్ ను ముగించిన తర్వాత సందేశ ప్రదాత తోటి ప్రయాణీకులకు నమాజ్, రోజహ్, హజ్, జకాత్, ఖుర్బానీ మొదలయినవాటి గురించి వివరించగలడు. రమజాన్ మాసంలో రోజహ్ కూడా సందేశాత్మక సంభాషణను ప్రారంభించే అవకాశాన్ని కల్పి స్తుంది. ఖుర్ఆన్ అనువాద గ్రంథం వెంట ఉన్నట్లయితే శ్రోతలకు 'ఫాతిహ' సూరహ్‌ను అనువాదంతో సహా వినిపించాలి. ఖుర్ఆన్‌ను పరిచయం చేయాలి. అలాగే ఆసక్తిని చూపే తోటి ప్రయాణీకుల చిరునామాలను, ఫోన్ నెంబర్లను నోట్ చేసుకోవాలి. ఆ తర్వాత నిరంతరాయంగా సంబంధాలను కొన సాగించాలి.

ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా సందేశం

ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా కూడా సందేశాత్మక సంబంధాలను కొనసా గించవచ్చు. సందేశానికి సంబంధించిన మౌలికాంశాలను వివేకంతోనూ, ఒక సందేశ ప్రదాతగా సందేశ గ్రహీత పట్ల ఆవేదనతోనూ వివరించే ప్రయత్నం చేయవచ్చు. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) చే రచించబడిన ఎన్నో సందేశాత్మక లేఖల ప్రస్తావన మనకు ఆయన (స) జీవిత చరిత్రలో లభ్యమవు తుంది. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు, గవర్నర్లు దైవప్రవక్త హజ్ రత్ ముహమ్మద్ (స) వ్రాసిన లేఖల ద్వారా ప్రభావితులయి సన్మార్గగాము లయ్యారు.

ప్రస్తుత సమస్యల పరిష్కారానికై ఇస్లామీయ దృక్కోణంలో క్లుప్తంగా ప్రభావవంతమైన రీతిలో లేఖలు వ్రాసి వార్తాపత్రికలు, ఇతర పత్రికల సంపా దకుల పేర పంపవచ్చు. ఈ-మెయిల్, ఇంటర్నెట్‌ల నుంచి కూడా ఈ విషయంలో సహకారాన్ని పొందవచ్చు.

పోస్టల్ లైబ్రరీ సభ్యుల నమోదు

ఎన్నో రాష్ట్రాలలో జమాఅత్ నిర్వాహక వ్యవస్థ ఆధ్వర్యంలో సోదర భారతీయుల కోసం పోస్టల్ లైబ్రరీ నిర్వహించబడుతోంది. సందేశప్రదాత ఏయే భారతీయ సోదరులతో వ్యక్తిగత, కౌటుంబిక స్థాయిలలో సంబంధాలను కలిగి ఉన్నాడో వారికి పోస్టల్ లైబ్రరీని పరిచయం చేసేందుకు, వారిని సభ్యులుగా రూపొందించేందుకు కృషి చేయాలి. 15 నుంచి 20 లేదా అంతకు మించిన సంఖ్యలో పుస్తకాలను ఏ సోదర భారతీయుడయినా అధ్యయనం చేసినట్లయితే ఇస్లాం సత్యధర్మమనే విషయం అతడి కొరకు బాగా ప్రస్ఫుటమయిపోతుంది. ఆ తర్వాత మరింతమంది సోదర భారతీయులను కూడా సభ్యులుగా రూపొందించేందుకు ప్రయత్నించాలి. ఒక నెలలోగా ఎంతమందిని సభ్యులుగా రూపొందించగలరో ప్రతి వ్యక్తీ స్వయంగా తన కొరకు లక్ష్యాన్ని రూపొందించుకోవచ్చు. ఆ విధంగా ఇస్లామీయ సాహిత్యాన్ని అధ్యయనం చేసే సోదర భారతీయుల స్థాయి ఇతర సోదర భారతీయుల స్థాయి కంటే విభిన్నమయిపోతుంది. కనుక వారితో ప్రత్యేకమైన సంబంధాలను కొనసాగిస్తూ వారిని సత్యాన్వేషణా మార్గంలో పురోగమింపజేయవచ్చు.

సందేశ సహాయకుల రూపకల్పన

ఇస్లామీయ సందేశ కార్యాన్ని పరిచయం చేయడంలో, ఇస్లాం విషయంలో నెలకొన్న అపోహలను, అనుమానాలను తొలగించేందుకై కొనసాగే కృషిలో సందేశ సహాయకుల రూపకల్పన ఎంతో ప్రాధాన్యత గల, ప్రయోజనదాయకమైన అంశంగా పరిగణించబడుతుంది. అబూతాలిబ్ విశ్వసించలేదు. కానీ జీవిత పర్యంతమూ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స)కు తన సహకారాన్ని అందజేశారు. సందేశ గ్రహీతలలో అటువంటి వ్యక్తులు ఎందరో ఉంటారు. కనుక వారి నుంచి ఎటువంటి సహకారం లభించినప్పటికీ దానిని నిస్సంకోచంగా పొందాలి.

జమాఅత్ యొక్క సందేశాత్మక పాలసీ మరియు ప్రోగ్రామ్ వెలుగులో 'సందేశ సహాయకుడు' (ముఆవిన్) అంటే ' మంచిని వ్యాపించేందుకై, చెడులను నిర్మూలించేందుకై, సామాజిక మరియు ఆర్థిక సమస్యల పరిష్కారానికై, సామాజిక సేవా కార్యక్రమాల కొరకు ఆచరణాత్మకంగా సహకారమందించేందుకై సిద్ధంగా ఉండే, 'ముఆవిన్ ఫారమ్' (సహాయకుని ఫారమ్) ను పూర్తి చేసే వ్యక్తి'

సందేశ సహాయకులుగా రూపొందేందుకై సిద్ధంగా ఉండే భారతీయ సోదరసోదరీమణులను పైన పేర్కొనబడిన కార్యకలాపాలలో పాల్గొనేలా చేసేందుకు కృషి చేయాలి. వారిని పోస్టల్ లైబ్రరీ సభ్యులుగా రూపొందించాలి. ఆ విధంగా వారు సందేశ ప్రదాతకు, అతడి కుటుంబానికి దగ్గరయ్యేందుకై కృషి చేయాలి.

దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర ద్వారా సందేశం

జీవితంలో ప్రతి వ్యవహారంలోనూ, ప్రతి పనిలోనూ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంప్రదాయాలను అనుసరించడం, సందేశ గ్రహీతలకు వాటిని పరిచయం చేసేందుకై ప్రయత్నించడం సందేశ ప్రదాతలయిన జమాఅత్ కార్యకర్తల మరియు ముస్లింలందరి బాధ్యత. సందేశ గ్రహీతలు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంప్రదాయానుసరణ కారణంగా ప్రభావితులవుతారు. అటువంటి ఆచరణకు సంబంధించిన మార్గదర్శకత్వం మనకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ద్వారా ప్రాప్తమయిందని, అది కేవలం మన జీవితంతో సంబంధాన్ని కలిగి ఉండటం మాత్రమే కాకుండా సందేశ గ్రహీత జీవితంతోనూ సంబంధాన్ని కలిగి ఉన్నదనే విషయాన్ని తెలియజేయాలి. ఉదాహరణకు మనం ఒక భారతీయ సోదరుడిని కలుసుకున్నామనుకోండి. వేడిమి తీవ్రంగా ఉన్న సమయంలో 0అతడు చల్లటి నీటిని అందించినప్పుడు మనం అల్లాహ్‌ను స్తుతించినట్లయితే, ఆయనకు కృతజ్ఞతలు

చెల్లించినట్లయితే, నీటిని అందించిన వ్యక్తి కొరకు ప్రార్థించినట్లయితే అతడు ఆశ్చర్యచకితుడై మన ఆచరణాశైలి గురించి మరింతగా తెలుసుకోవాలనుకుంటాడు. అప్పుడు అది దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) విధానమని, శిక్షణ అని మనం అతడికి తెలియజేయవచ్చు. ఆ విధంగా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర, ముఖ్యంగా ఆయన (స) తీసుకువచ్చిన ధర్మంపై సంభాషణను మొదలుపెట్టవచ్చు.

నమాజ్, రోజహ్ మొదలయిన వాటి ఆచరణాత్మక వీక్షణానుభవం

సోదర భారతీయులు భౌతికవాదపు వాతావరణ ప్రాబల్యం, దేవుని పట్ల, పరలోకం పట్ల విశ్వాసరాహిత్యం, ఇంకా కొన్ని ఇతర కారణాల వల్ల జీవనపర్వపు కష్టాలలో, సమస్యల సుడిగుండంలో చిక్కుకుపోయినప్పుడు వెనువెంటనే నిరాశానిస్పృహలకు లోనవుతారు. శాంతిభద్రతలను ఏ విధంగా పొందాలో తెలియక వారు సతమతమవుతారు. సందేశ ప్రదాత అటువంటి సోదర భారతీయులతో సానుభూతి, ప్రేమ, నిర్మలత్వంతో ప్రవర్తిస్తూ వారి సమస్యల పరిష్కారానికై ప్రయోజనదాయకమైన సలహాలివ్వాలి. విశ్వాసం మరియు పరలోకాలను గురించి ప్రస్తావిస్తూ వారిలో ధైర్యాన్ని పాదుకొల్పాలి. ఒక ప్రయత్నంగా వారిని వెంటబెట్టుకొని సామూహిక నమాజ్‌లో వారిని పాల్గొనేలా చేయవచ్చు. నమాజ్, దుఆ, మసీదు వాతావరణం మొదలయినవి వారిపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తాయి. జుమా నమాజ్‌లో కూడా వారిని పాల్గొనేలా చేయవచ్చు. జుమా ప్రసంగాలు విని వారు ప్రభావితులవుతారు.

ఆ విధంగా రోజహ్, నమాజ్, తరావీహ్ నమాజ్‌ల వీక్షణం, ఆచరణాత్మక అనుభవం మొదలయినవి వారిని ఎంతగానో ప్రభావితం చేస్తాయి.

నమాజ్, రోజహ్‌ల విషయంలో పైన పేర్కొనబడిన ఆచరణాత్మక కృత్యాలు సోదర భారతీయులను సందేశ ప్రదాత తన వెంట ఉంచుకొని నిర్వహించ బడవలసినవిగా గుర్తుంచుకోవాలి.

సందేశ గ్రహీతల భాష

ఇస్లామీయ సందేశోద్యమాన్ని పరిచయం చేయడంలోనూ, సందేశ గ్రహీతలను సన్మార్గం వైపుకు చేర్చడంలోనూ సందేశ గ్రహీతల భాష ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. అల్లాహ్ ఏయే ప్రవక్తలనయితే భువిపై పంపించాడో వారందరూ సందేశ గ్రహీతల భాషలోనే తమ సందేశాన్ని అందజేసినట్లుగా మనకు ఖుర్ఆన్ ద్వారా తెలుస్తుంది.

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తన సహచరులను అరబీ భాష మాత్రమే కాకుండా ఇతర భాషలను కూడా నేర్చుకోవలసిందిగా ఆదేశించి నప్పుడు వారు అందుకు శిరసావహించారు. సందేశ గ్రహీతల భాషలోనే సందేశాన్ని అందజేయడమే పరభాషలను నేర్చుకోవడం వెనుక గల ఉద్దేశ్యమని మనకు తెలుస్తోంది. సందేశ ప్రదాత సందేశ గ్రహీతల భాషలో తన సామర్థ్యాలను వికసింపజేసుకోవాలి. మంచి భాషను, ఉత్తమ శైలిని సందేశ ప్రదాత ఉపయోగించాలి.

జమాఅత్‌తో ముడిపడి ఉన్న ఏయే వ్యక్తులకయితే సందేశ గ్రహీతల భాష తెలియదో వారు కనీసం 100 నుంచి 150 వరకు ఇస్లామీయ సందేశంతో ముడిపడి ఉండే పదాలను, పారిభాషిక పదాలను తత్సంబంధిత భాష నుంచి ఎంచుకొని వాటిని నేర్చుకోవాలి. ఉదాహరణకు దైవవాణి, స్వర్గం, నరకం, దైవదూతలు, పరలోకం, దైవదౌత్యం మొదలయినవి. సందేశ ప్రదాత సందేశ గ్రహీతల భాషను నేర్చుకోవడమే అన్నింటికంటే మేలయినది.

సందేశపు సామూహిక కార్యక్రమాలు

1. ప్రతినిధి బృందం రూపంలో సందేశాత్మక కలయిక

ఏదయినా ప్రత్యేక సందేశాత్మక కార్యక్రమం, లేదా ఉత్సవం సందర్భంలో జమాఅత్‌తో ముడిపడి ఉన్నవారు (రుఫఖా) రెండు లేదా అంతకు మించిన సంఖ్యలో ప్రతినిధి బృందాలుగా ఏర్పడి ఎంపిక చేయబడిన సోదర భారతీయులను కలుసుకుంటారు. వారికి ఇస్లామీయ సందేశం కూడా అందించబడుతుంది. అలాగే కార్యక్రమం లేదా ఉద్యమం పరిచయం చేయబడుతుంది. ఫోల్డర్ , చిన్న పుస్తకం అందించబడుతుంది. ప్రతినిధి బృందం రూపంలో సందేశాత్మక కలయికకు సంబంధించిన ఈ విధానం సాధారణంగా ఆమోదయోగ్యమై విజయవంతమవుతుంది. ఈ విషయానికి సంబంధించిన కొన్ని సలహాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :

★ ప్రతినిధి బృందాన్ని రూపొందించి సందేశాత్మక కలయికలను కొనసాగించడం.

★ ప్రతి స్థానిక ఏర్పాటులోనూ ఇద్దరు లేదా ముగ్గురు జమాఅత్ సంబంధీకుల (రుఫఖా)తో కూడిన పలు ప్రతినిధి బృందాలను శాశ్వత ప్రాతిపదికన రూపొందించుకోవాలి. ప్రత్యేకమైన, తాత్కాలికమైన లేదా ఏదయినా ఉద్యమం సందర్భంలోనూ ఈ ప్రతినిధి బృందాలే పని చేస్తాయి.

★ ఎంపిక చేయబడిన ఏ సోదర భారతీయులనయితే సందేశంలో భాగంగా కలుసుకోవాలో వారి జాబితాను పరస్పర సలహా సంప్రదింపులతో స్థానిక వ్యవస్థలో భాగంగా రూపొందించుకోవాలి. మత నాయకులకు, పాత్రికేయులకు, ప్రభావశీలురైన వ్యక్తులకు, మేధావులకు, సాహిత్యకారులకు ప్రత్యేక రీతిలో ప్రాధాన్యతనివ్వాలి.

★ ప్రతి ప్రతినిధి బృందంలోనూ ఒక ముస్లిం సోదరుడు ఉండేలా కృషి చేయాలి. తద్వారా ముస్లింలలో సందేశాత్మక చైతన్యం జనించేందుకు, వారికి ఆచరణాత్మక తర్ఫీదునివ్వడానికి అవకాశముంటుంది.

★ ఇటువంటి సందేశాత్మక కలయిక సందర్భంలో ముందుగా తమ గురించి, జమాఅతె ఇస్లామీ హింద్ గురించి పరిచయం చేసిన తర్వాత ఇస్లామీయ సందేశానికి చెందిన మౌలిక అంశాలను ప్రస్తావించాలి. ఉదాహరణకు దేవుని ఏకత్వం (తౌహీద్), దైవదౌత్యం (రిసాలత్), పరలోక భావన, మానవ సమానత్వం మొదలయినవాటిని ప్రస్తావించడంతో పాటు సందేశ సంబంధిత పుస్తకాలను లేదా ఫోల్డర్లను కూడా ఇవ్వాలి.

★ ప్రాథమిక పుస్తకాలను, ఉదాహరణకు 'శ్రేయస్కర మార్గం', 'ముహమ్మద్ (స) జీవిత చరిత్ర', 'మరణానంతర జీవితం', ప్రొ॥ రామ కృష్ణారావు రచించిన 'ఇస్లాం ప్రవక్త ముహమ్మద్', 'నిర్మాణం-విచ్ఛిన్నం', 'ఇస్లామీయ జీవన వ్యవస్థ', 'ఇదియే ఇస్లాం' మొదలయిన పుస్తకాలలో నుంచి రెండు మూడు పుస్తకాలను ప్రారంభంలో ఇవ్వాలి. తదుపరి కలయికలలో మిగిలిన పుస్తకాలు ఇవ్వాలి. ఈ విధంగా ఈ పరంపరను కొనసాగించాలి. అవసరమైన సందర్భంలో సందేశ గ్రహీతల భాషను దృష్టిలో ఉంచుకొని 'కాంతి' హిందీ మాసపత్రికను లేదా ప్రాంతీయ భాషలో ఏదయినా పత్రికను వారి కొరకు వెలువరించాలి.

★ సందేశానికి సంబంధించిన ప్రాథమిక పుస్తకాలను సందేశ గ్రహీతలకు అందించిన తర్వాత ఖుర్ఆన్‌ను పరిచయం చేసే ' ఖుర్ఆన్ మజీద్ పరిచయం' అనే పుస్తకాన్ని లేదా మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ (ర) తన 'తఫ్‌హీముల్ ఖుర్ఆన్' అనే ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథానికి వ్రాసిన పీఠికను ఇవ్వడంతో పాటు ఖుర్ఆన్ 30వ

కాండాన్ని ఇవ్వాలి. దానిని అధ్యయనం చేసిన తర్వాత సంపూర్ణ ఖుర్‌ఆన్ అనువాద గ్రంథాన్ని ఇవ్వవచ్చు. ఒకవేళ సందేశ గ్రహీతే స్వయంగా సంపూర్ణ ఖుర్‌ఆన్ అనువాద గ్రంథాన్ని కోరినట్లయితే ఆ కోరికను తప్పకుండా తీర్చాలి.

★ ప్రతినిధి బృందం రూపంలో సందేశాత్మక కలయికలను కేవలం ఉద్యమాలు, ప్రత్యేక కార్యక్రమాల కొరకు మాత్రమే పరిమితం చేయరాదు. ఈ కార్యం నిరంతరాయంగా సర్వ సామాన్య శైలిలో కొనసాగుతూ ఉండాలి. జమాఅత్ సంబంధీకులలో ఎవరయితే సందేశ కార్యంలో వ్యక్తిగతంగా సంకోచానికి లోనవుతారో వారు ఏదయినా ప్రతినిధి బృందంలో చేరిపోవాలి. కొన్ని కలయికలు కొనసాగిన తర్వాత వారు వ్యక్తిగతంగా సందేశ కార్యంలో సారళ్యాన్ని, ఆకర్షణను అనుభూతి చెందుతారు.

2. ఈద్ మిలాప్

ఈదుల్ ఫితర్ సంతోష సందర్భంలో సోదర భారతీయుల కొరకు ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఒకవేళ జమాఅత్ వ్యవస్థ స్థానిక ముస్లింల తోడ్పాటుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లయితే ఎంతో మంచిది. కానీ ఎక్కడయితే ఆ విధంగా చేయడం సాధ్యపడదో అక్కడ స్థానిక జమాఅత్ నిర్వాహక వ్యవస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. అలాగే ఎంపిక చేయబడిన సామాజిక సోదరులను కూడా సోదర భారతీయులతో చేర్చాలి.

ఈద్ మిలాప్ కార్యక్రమంలో సుదీర్ఘ ప్రసంగాలు ఉండకూడదు. ఎంపిక చేయబడిన సోదర భారతీయులకు లేదా వారి మత నాయకులకు క్లుప్తంగా 5 నిమిషాలు తమ భావాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలి. ఆ తర్వాత జమాఅత్ బాధ్యుని అధ్యక్ష ప్రసంగం ఉండాలి. ఖుర్‌ఆన్, రోజహ్, ఈదుల్ ఫితర్‌లను గురించి వివరిస్తూ సందేశానికి సంబంధించిన మౌలికాంశా

లయిన దేవుని ఏకత్వం (తౌహీద్), దైవదౌత్యం (రిసాలత్), మానవ సమానత్వం, అవి కోరే ఆచరణాపరమైన అంశాలను గురించి తెలియజేస్తూ వివేకంతో షిర్క్ (బహుదైవారాధన) ను ఖండించాలి. చివరగా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి సముచిత రీతిలో అతిథి సత్కారం చేయాలి. అలాగే సోదర భారతీయులకు ఇస్లాంకు సంబంధించిన పరిచయాత్మక సాహిత్యాన్ని అందజేయాలి. ఫోల్డర్లు కూడా పంపిణీ చేయాలి. కార్యక్రమం సందర్భంగా వ్యక్తులకు పరస్పరం పరిచయం చేసుకునేందుకు, మాట్లాడుకునేందుకు అవకాశాన్ని కలుగజేయాలి. ఒకవేళ కార్యక్రమంలో మత నాయకుల, ప్రభావాత్మక వ్యక్తుల ప్రసంగాలు లేనట్లయితే జమాఅత్ బాధ్యుని ప్రసంగం ఉండాలి.

ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని దళిత సోదరుల వాడలో లేదా బస్తీలో విడిగా కూడా నిర్వహించాలి. ఒకవేళ దళిత సోదరులలో ప్రభావాత్మక వ్యక్తుల సహాయం లభిస్తున్నట్లయితే వారిని తోడ్కొని వారి వాడలోనే లేదా వారి బస్తీలోనే కార్యక్రమాన్ని నిర్వహించి వారితో కలిసి భుజించాలి. కార్యక్రమం చివర పుస్తకాలను, ఫోల్డర్లను కూడా పంపిణీ చేయాలి.

ఈద్ మిలాప్ అనేది సంవత్సరానికొకమారు ఈదుల్ ఫితర్ సందర్భంగా నిర్వహించబడే ఒక ముఖ్యమైన సందేశాత్మక కార్యక్రమం. ఆ సందర్భంగా బుక్‌స్టాల్‌ను నెలకొల్పాలి. అలాగే పోస్టల్ లైబ్రరీకు సంబంధించిన పరిచయాత్మక ఫోల్డర్‌ను కూడా పంపిణీ చేయాలి. తద్వారా సోదర భారతీయులలో పోస్టల్ లైబ్రరీ ద్వారా ప్రయోజనం పొందాలనే ఆసక్తి జనిస్తుంది.

3. గ్రూప్ మీటింగ్

సందేశాన్ని ప్రభావవంతమైన రీతిలో అందజేసే ఒక సామూహిక సాధనం గ్రూప్ మీటింగ్. ఏదయినా అంశం గురించి చర్చించేందుకై 10 లేదా 15 మంది సోదర భారతీయులను టీ కొరకు లేదా వారు సులభంగా

సమావేశమవగలిగే ప్రదేశానికి ఆహ్వానించాలి. జమాఅత్‌కసంబంధీకులు అందులో పాల్గొనకూడదు. కేవలం ముగ్గురు లేదా నలుగురు బాధ్యులు మాత్రమే పాల్గొనాలి. పరస్పర పరిచయాల తర్వాత ఎంపిక చేయబడిన అంశం మీద పరస్పరం సహజసిద్ధమైన శైలిలో మాట్లాడుకోవాలి. చివరగా పూర్తి కార్యక్రమాన్ని 10 నిమిషాలలో క్లుప్తీకరించి ఫలితాత్మక అంతిమ భాషణం చేసి ఆహూతులకు కృతజ్ఞతలు తెలియజేయాలి. అలాగే పుస్తకాలు, ఫోల్డర్లు కూడా పంపిణీ చేయాలి. ప్రతి రెండు లేదా మూడు నెలలకొకమారు లేదా సంవత్సర కాలంలో 3 లేదా 4 గ్రూప్ మీటింగ్ కార్యక్రమాలను నిర్వహించాలి. ఆ కాల పరిమితిలో పరిచయాలను, సంబంధాలను పెంచుకోవాలి.

4. బహిరంగ ఖుర్‌ఆన్ బోధ లేదా ఖుర్‌ఆన్ ప్రవచనం

ఇది ఒక ముఖ్యమైన సందేశాత్మక కార్యక్రమం. దీని ప్రధాన లక్ష్యం సోదర భారతీయులకు ఖుర్‌ఆన్‌ను వినిపించడం, ఖుర్‌ఆన్ సందేశాన్ని, బోధనలను తెలియజేయడం. భారతీయ సోదరసోదరీమణులు సాధారణంగా ఖుర్‌ఆన్ ద్వారా ఎంతగానో ప్రభావితులవుతారు.

ఏదయినా ఎంపిక చేయబడిన నగరంలో 3 లేదా 4 రోజుల కొరకు సోదర భారతీయులు, మహిళలు సౌకర్యవంతంగా ప్రతిరోజూ కార్యక్రమంలో హాజరవగలిగే సమయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. అలాగే ఆ కార్యక్రమం గురించి తగిన ప్రచారం (కరపత్రాలు, ఆహ్వాన పత్రాల ద్వారా) జరగాలి. అందులో దేవుని ఏకత్వం (తౌహీద్), దైవదౌత్యం (రిసాలత్), పరలోకం, మానవ సమానత్వం మొదలయిన అంశాలుండాలి. కార్యక్రమంలో 30 నుంచి 40 నిమిషాలను ఖుర్‌ఆన్ బోధన కొరకు, 20 నుంచి 30 నిమిషాలను ప్రశ్నలు–సమాధానాల కొరకు కేటాయించాలి. ఆ కార్యక్రమాన్ని వీడియో రికార్డింగ్ చేయించి కేబుల్ నెట్‌వర్క్ ద్వారా ప్రచారం చేసేందుకు కృషి చేయాలి. దానికి సంబంధించిన సి.డి ని కూడా రూపొందించవచ్చు. ఆ కార్య

క్రమంలో ముఖ్యమైన వ్యక్తులను కూడా ఆహ్వానించాలి. బుక్‌స్టాల్ ద్వారా ఖుర్‌ఆన్‌ను, ఇతర పుస్తకాలను అందజేసే ఏర్పాటు చేయాలి. ప్రజలకు పంపిణీ చేసేందుకై ఫోల్డర్లను కూడా ఉంచాలి. ఆహూతుల కొరకు టీ ఏర్పాట్లు కూడా చేయాలి.

జమాఅత్ సంబంధీకులకు ఏయే సందేశ గ్రహీతలతో వ్యక్తిగత, కౌటుంబిక సంబంధాలున్నాయో వారందరినీ 'ఖుర్‌ఆన్ ప్రవచనం' కార్యక్రమానికి ఆహ్వానించాలి. అంతేగాకుండా జమాఅత్ కు సహకారాన్ని అందజేసేవారిని కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలి. అలాగే వారి ద్వారా ఇతరులను కూడా ఆహ్వానించి కార్యక్రమంలో పాలుపంచుకునేలా చేయాలి.

కార్యక్రమం ముగింపు సమయంలో సమీక్షాత్మక ప్రతిస్పందన ఫారమ్‌ను ఆహూతులకు పంచాలి. అలాగే ఆహూతులకు పోస్టల్ లైబ్రరీకి సంబంధించిన పరిచయాత్మక ఫోల్డర్‌ను తప్పకుండా పంచాలి. ఖుర్‌ఆన్ సి.డి, ఆడియో కేసెట్లను కూడా విక్రయించి అందజేయాలి. ఈ కార్యక్రమాన్ని ఎంపిక చేయబడిన నగరాలలో సంవత్సరానికొకమారు తప్పకుండా నిర్వహించాలి. ముస్లిం సోదరుల నుంచి ఈ విషయంలో సహాయాన్ని పొందే కృషి చేయాలి.

5. సీరత్ ప్రోగ్రామ్

రబీఉల్ అవ్వల్ మాసంలో సందేశాత్మక లక్ష్యాల సాధనలో భాగంగా సోదర భారతీయులలో దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర కార్యక్రమాల నిర్వహణ ఎంతో ప్రయోజనదాయకమైనది. దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర, వృత్తాంతాలు, సందేశం, బోధనల ద్వారా భారతీయ సోదరసోదరీ మణులు అసాధారణ రీతిలో ప్రభావితులవుతారు.

ఈ కార్యక్రమాన్ని ప్రభావశీలురైన ముస్లింల సహకారంతో సీరత్ కమిటీని రూపొందించి పట్టణ స్థాయిలో నిర్వహించవచ్చు లేదా జమాఅత్ నిర్వాహక వ్యవస్థ తరఫున నిర్వహించు కోవచ్చు.

దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై ఎంపిక చేయబడిన మత నాయకులను క్లుప్తంగా తమ భావాలను వెల్లడించేందుకై ఆహ్వానించవచ్చు. కార్యక్రమానికి జమాఅత్ బాధ్యులు అధ్యక్షత వహిస్తారు.

ప్రసంగీకులకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై వ్రాయబడిన, ఎంపిక చేయబడిన పుస్తకాల సెట్‌ను కానుకగా అందించాలి. ఇతర ఆహూతులకు కూడా ఫోల్డర్లను లేదా పుస్తకాలను అందజేయాలి. అలాగే క్రింద పేర్కొనబడిన పనులు కూడా చేయవచ్చు.

☆ సీరత్ కమిటీ ద్వారా లేదా స్థానిక జమాఅత్ నిర్వాహక వ్యవస్థ ద్వారా రబీఉల్ అవ్వల్ మాసంలో దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై వ్రాయబడిన ప్రయోజనాత్మకమైన, ప్రభావాత్మకమైన పుస్తకాలను సోదర భారతీయులకు అధిక సంఖ్యలో అందజేయాలి.

☆ స్థానిక దినపత్రికలో లేదా ఏదయినా పెద్ద హిందీ, ఇంగ్లీష్ లేదా ప్రాంతీయ భాషా దినపత్రికలో దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై రబీఉల్ అవ్వల్ 12 వ తేదీ సందర్భంగా ఒకటి లేదా కొన్ని పేజీల అనుబంధాన్ని ప్రచురింపజేయాలి. తద్వారా లక్షలాది ప్రజలకు దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర, సందేశం, బోధనలను అందజేసే విషయంలో విజయం లభించగలదు. ఇన్షా అల్లాహ్.

☆ దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై వ్యాసాలను రూపొందింపజేసి స్థానిక దినపత్రికలలో ప్రచురింపజేయాలి.

☆ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై ఒక అందమైన, సముచితమైన వెబ్‌సైట్‌ను ప్రారంభించాలి.

☆ మసీదు ఇమాములకు జుమా ప్రసంగాలలో ప్రతి ముస్లింను కనీసం 3 నుంచి 5 మంది హిందూ సోదరులకు మరియు క్రైస్తవ సోదరులకు దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై పుస్తకాలను, ఫోల్డర్లను

కానుకగా అందజేసేందుకై సిద్ధపడేలా సూచించవలసిందిగా విజ్ఞప్తి చేయాలి.

☆ వాడల్లో దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర పై చిన్న చిన్న కార్యక్రమాలను నిర్వహించాలి.

☆ విద్యాసంస్థల నిర్వాహకుల నుంచి అనుమతిని తీసుకొని దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహింప జేయాలి. విద్యార్థినీ విద్యార్థుల కొరకు దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రకు సంబంధించిన ఏదయినా అంశం పై వ్యాసరచన పోటీలను నిర్వహించాలి.

6. ముఖ్యమైన, ప్రభావాత్మక వ్యక్తులకు సందేశాత్మక గ్రంథాలను అందజేయడం

సందేశ గ్రహీతల సమాజంలో వివిధ రంగాల్లో ప్రభావాత్మక వ్యక్తులు ఉంటారు. సమాజంలోని పెద్ద వర్గానికి చెందినవారు వారిని తమ నాయకులుగా భావించి వారిని అనుసరిస్తూ ఉంటారు. అటువంటి ఎంపిక చేయబడిన ప్రభావాత్మక వ్యక్తులను కలుసుకొని ఇస్లామీయ సందేశాన్ని పరిచయం చేస్తూ మౌలిక సాహిత్యాన్ని వారికి అందజేయాలి. స్థానిక స్థాయిలో చిన్న ప్రతినిధి బృందాన్ని రూపొందించి ఎంపిక చేయబడిన ప్రభావాత్మక వ్యక్తులను కలుసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. 6 నెలలు లేదా ఒక సంవత్సర కాలం గడిచేలోపు మరొక పర్యాయం వారిని కలుసుకోవాలి. తదుపరి సంవత్సరం మరింతమంది వ్యక్తులతో ఇదే కార్యాన్ని నిర్వహించాలి. క్రింద పేర్కొనబడిన రంగాలకు చెందిన వ్యక్తులు ముఖ్యమైనవారు:

☆ మతనాయకులు (వివిధ మతాలకు చెందినవారు)

☆ విద్య మరియు సామాజిక రంగాలకు చెందిన నాయకులు

- ☆ ముఖ్యమైన వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు
- ☆ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు
- ☆ రాజకీయ నాయకులు
- ☆ సాహిత్యకారులు, కవులు
- ☆ న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు
- ☆ ప్రొఫెసర్లు, టీచర్లు

7. ఉమ్మడి ఫోరమ్

భారతదేశంలో ముస్లింలు ఇతరులతో కలిసిమెలిసి జీవిస్తున్నారు. ఈ విషయాన్ని వెల్లడించేందుకై 'బహుళ సమాజం' (Plural Society) అనే పారిభాషిక పదం ఉపయోగించబడుతోంది. తమ విశ్వాసాలు, ధర్మం, సంస్కృతిపై స్థిరంగా ఉంటూ ఇతరులతో ప్రేమ, సామరస్యం, శ్రేయోభిలాష, ఉత్తమ వ్యవహారం, సేవాభావం ఇత్యాది అంశాలతో కూడిన వైఖరిని కలిగి ఉండటానికి సంబంధించిన మార్గదర్శకత్వం మనకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవన విధానం ద్వారా లభిస్తుంది. ఎవరి పట్ల కూడా ద్వేషాన్ని, శత్రుత్వాన్ని కలిగి ఉండకూడదు. దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్ర ద్వారా మక్కాలో 'హల్ఫుల్ ఫుజూల్ ఒడంబడిక', మదీనాలో ' మీసాఖె మదీనా' ల నేపథ్యంలో మనకు మార్గదర్శకత్వం ప్రాప్తమవుతుంది.

సమాజంలో కలిసిమెలిసి జీవిస్తూ అందరికీ ఉపయోగపడే పనులు చేయవచ్చు. అలాగే చెడుగులు, అశాంతి, అలజడుల నుంచి రక్షించబడే మార్గాన్ని స్వీకరించవచ్చు. ఉదాహరణకు :

- ☆ మంచిని వ్యాపింపజేసేందుకై ప్రయత్నించడం
- ☆ చెడుగులను నిర్మూలించేందుకై కృషి చేయడం
- ☆ మానవ సమానత్వాన్ని, సానుభూతిని వ్యాపింపజేయడం

- ☆ పీడితులు మరియు వెనుకబడిన వర్గాలకు చెందినవారి సామాజిక స్థాయిని పెంచడం
- ☆ అగ్ర, నిమ్న కులాల వ్యత్యాస భావనలు, అంటరానితనం మొదలయిన అసమంజసమైన వ్యత్యాసాలకు వ్యతిరేకంగా పోరాడడం
- ☆ మానవ గౌరవం, మానవాళి ఏకత్వం మొదలయిన ఇస్లామీయ విలువలను పరిచయం చేయడం.
- ☆ సామాజిక సేవకు సంబంధించిన పలు కార్యకలాపాలు, ఉదాహరణకు శుచీశుభ్రతలు, ప్రజల కనీస అవసరాలను (శుభ్రమైన త్రాగునీరు, విద్య, ఆరోగ్యం మొదలయినవి) తీర్చడం మొదలయినవి.
- ☆ ఉమ్మడి ఫోరమ్‌ను స్థానిక స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలోనూ ఏర్పాటు చేయవచ్చు.

పైన పేర్కొనబడిన కార్యాల నిర్వహణకై ఉమ్మడి ఫోరమ్‌ను స్థాపించిన తర్వాత దానిని చైతన్యవంతంగా కొనసాగించాలి. ఇటువంటి ప్రయత్నాల వల్ల సోదర భారతీయులను తోడ్కొని ఇస్లామీయ సుగుణాలను, నడవడిని దర్శింపజేయడం, ఇస్లామీయ విలువలను పరిచయం చేయడం సాధ్య మవుతుంది.

8. డైలాగ్ ప్రోగ్రామ్

డైలాగ్ ప్రోగ్రామ్‌కు ప్రస్తుత యుగంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది. దీనిని ఆధునిక యుగపు ఆవిష్కరణగా భావించడం జరుగుతోంది. కానీ ఖుర్‌ఆన్ 1400 సంవత్సరాలకు పూర్వమే దీనికి సంబంధించిన మార్గదర్శకత్వాన్ని అందజేసింది. ఇది మతాల పరస్పరావగాహనకు, పరస్పర సామీప్యతకు దోహదపడే ముఖ్యమైన సాధనం. డైలాగ్ ప్రోగ్రామ్ లక్ష్యం ఇదే అయి ఉండాలి. అంతేగాకుండా మతాలలో పరస్పర భావ వినిమయాన్ని ప్రోత్సహించాలి. తద్వారా శాంతి, వర్గ సామరస్యం కొరకు కలిసిమెలిసి పనిచేసే అవకాశం లభిస్తుంది. అలాగే ఇస్లాంను నిజమైన రీతిలో ఒక జీవన వ్యవస్థగా

పరిచయం చేయడం కూడా డైలాగ్ ప్రోగ్రామ్ లక్ష్యంలో భాగమయి ఉండాలి.

దీనికొరకై ప్రసంగాలు, బహిరంగ సభలను ఏర్పాటు చేయవచ్చు. డైలాగ్ ప్రోగ్రామ్ ఏదయినా అంశం మీద నిర్వహించబడాలి. ఉదాహరణకు దైవభావన (వివిధ మతాల ప్రతినిధులు తమ మతాల లోని దైవభావన గురించి తెలియజేయాలి) గురించి ప్రతి ప్రసంగీకుడూ తన భావాలను వెల్లడించిన తర్వాత ప్రశ్నల కోసం 10 నిమిషాలు కేటాయించాలి. ఆ విధంగా ఇతర అంశాలుగా మానవ హక్కులు, శాంతి, అభివృద్ధి, ముక్తి మొదలయినవాటిని నిర్ణయించుకోవచ్చు. భారతీయ సోదరసోదరీమణులను డైలాగ్ ప్రోగ్రామ్‌కు ముఖ్యంగా ఆహ్వానించాలి.

ఆ సందర్భంగా ఒక బుక్‌స్టాల్‌ను ఏర్పాటు చేయాలి. ప్రసంగీకుల కొరకు అతిథి మర్యాదల ఏర్పాటు కావించబడాలి. ప్రసంగీకులకు ఖుర్ఆన్ మరియు సందేశాత్మక గ్రంథాలను కానుకగా అందించాలి. సాధ్యమయితే ఆ కార్యక్రమాన్ని టీ.వీలలో ప్రత్యక్ష ప్రసారం చేయించాలి. వీడియో రికార్డింగ్ చేయించడంతో పాటు సి.డి ను కూడా రూపొందించాలి. రికార్డ్ చేయబడిన కార్యక్రమాన్ని కేబుల్ నెట్‌వర్క్ ద్వారా ప్రసారం చేయించే ప్రయత్నం కూడా చేయవచ్చు.

9. బుక్ ఫెయిర్

ఎంపిక చేయబడిన నగరాలలో జమాఅత్‌కు చెందిన స్థానిక యూనిట్ ద్వారా మూడు లేదా మరికొన్ని దినాల కొరకు సముచిత ప్రాంతాన్ని ఎంపిక చేసి ఎగ్జిబిషన్ కమ్ సేల్‌ను నెలకొల్పాలి. సందేశ గ్రహీత భాషలోనే కాకుండా మరికొన్ని భాషల్లోనూ ఇస్లామీయ సాహిత్యం, ముఖ్యంగా ఖుర్ఆన్ ప్రతులను అందజేయాలి. సర్వసామాన్యమైన రీతిలో ఇస్లాంను పరిచయం చేయడంలో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ కార్యక్రమం గురించి ముందునుంచే బాగా ప్రచారం చేయాలి. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లు

మొదలయినవాటి ద్వారా ప్రయోజనం పొందవచ్చు. భారతీయ సోదరసోదరీ మణులకు ఉచితంగా పంపిణీ చేసేందుకై ఇస్లామీయ పుస్తకాలను, ఫోల్డర్లను కూడా ఉంచవచ్చు.

10. బుక్‌స్టాల్

ప్రతి రాష్ట్రంలోనూ ముఖ్యమైన నగరాలలో కాన్ఫరెన్సులు (సాహిత్య సమ్మేళనాలు) బుక్ మేళాలు, బహిరంగ మేళాలు, ప్రదర్శనశాలలు మొదలయినవాటిని నిర్వహించవచ్చు. అటువంటి సందర్భాలలో ప్రత్యేకమైన స్థలంలో బుక్‌స్టాల్ పెట్టేందుకై కృషి చేయాలి. అందమైన, ఆకర్షణీయమైన బ్యానర్, బుక్‌స్టాల్ లో కార్యకర్తల పరస్పర ప్రేమానురాగాలు, పవిత్ర సంకల్పం, అంకిత భావం, ఇస్లామీయ నైతిక నడవడి మొదలయినవి సందేశ గ్రహీతలను ప్రభావితం చేస్తాయి.

ఖుర్ఆన్ అనువాద గ్రంథాన్ని ప్రత్యేక రాయితీపై అందించాలి. అలాగే ఫోల్డర్స్, పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసేందుకై అందజేయాలి. బుక్‌స్టాల్ లో సందేశ గ్రహీతలకు కూర్చొని మాట్లాడుకునేందుకై సౌలభ్యముండాలి.

11. పర్యాటక ప్రాంతాలు (టూరిస్ట్ మఖామాత్)

సందేశ గ్రహీతల భాషలోనూ, ఇతర భాషల్లోనూ ఉచితంగా పంపిణీ చేసేందుకై ఇస్లాంను పరిచయం చేసే ఫోల్డర్లను, పుస్తకాలను ఎంపిక చేయ బడిన పర్యాటక ప్రాంతాలకు అందజేయడం ఈ కార్యక్రమం లక్ష్యమై ఉండాలి. సంవత్సర కాలంలో కేవలం రెండు మూడుసార్లు ఇటువంటి కార్య క్రమాన్ని నిర్వహించవచ్చు. ప్రతి రాష్ట్రంలోని పర్యాటక స్థలాలకు వేలాదిమంది విహార యాత్రికులు దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి వస్తూపోతూ ఉంటారు. ఒక చిన్న ఫోల్డర్ లేదా పుస్తకం సైతం సందేశ గ్రహీతలను ప్రభావితం చేయగలదనే విషయాన్ని, తద్వారా వారు ఇస్లాంకు చేరువవుతారని,

వారి అపోహలు దూరమవుతాయనే విషయాన్ని అనుభవాలు తెలియ జేస్తున్నాయి.

ఖుర్ఆన్ అనువాద గ్రంథాన్ని ప్రత్యేక రాయితీ పై అందించాలి. అలాగే పుస్తకాలను, ఫోల్డర్లను ఉచితంగా పంపిణీ చేసేందుకై అందజేయాలి.

12. ఆదివాసీల సమాజం

భారతదేశంలో ఆదివాసుల సమాజపు జనాభా దాదాపు 11 కోట్లు. ఈ జనాభా ప్రత్యేకంగా క్రింద పేర్కొనబడిన రాష్ట్రాలలో ఉంది :

అస్సాం, ఈశాన్య భారతం, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు అండమాన్ దీవులు.

ఈ ఆదివాసుల సమాజంలో సన్మార్గపథగాములయిన సోదరులతో పరిచయాలను, సంబంధాలను పెంపొందించుకునేందుకై మనం కృషి చేయాలి. వారు తమ ఆచరణాత్మక జీవితంలో నిజమైన ఇస్లాం అనుయా యులుగా, సందేశ ప్రదాతలుగా రూపొందేలా వారికి ఇస్లామీయ బోధనలను, శిక్షణను అందించే ఏర్పాటు కావించాలి. అలాగే వారి ద్వారానే ఆదివాసుల సమాజంలో ఇస్లామీయ సందేశ కార్యకలాపాలు నిర్వహించబడాలి.

సర్వసామాన్యంగా ముస్లింలను అవకాశం లభించిన చోటల్లా ఆది వాసులతో మంచి సంబంధాలను నెలకొల్పుకునేందుకై ప్రయత్నించవలసిందిగా వారితో ముడిపడి ఉన్న మానవ హక్కులను నెరవేర్చవలసిందిగా, వారితో ఉత్తమ రీతిలో వ్యవహరించవలసిందిగా ప్రోత్సహించాలి. అలాగే వారిపై జరిగే హింసలకు వ్యతిరేకంగా గళం విప్పాలి. వారికి వీలయినంత వరకు సహకరిం చాలి. ఆ సమాజంలో మద్యపానం, లైంగిక విశృంఖలత, వడ్డీ వ్యాపారం మొదలయిన వాటిని దూరం చేసేందుకై వివేకంతో, బాధాతప్త హృదయాలతో, సానుభూతితో కృషి చేయాలి. వారి పెద్ద పెద్ద సమస్యలను ఉదాహరణకు నివాసిత ప్రాంతాల నుంచి వెళ్ళగొట్టబడడం, ఆర్థిక పీడన, వారి మహిళలపై

లైంగిక దాడులు మొదలయిన వాటికి సంబంధించిన ఇస్లామీయ దృక్పథాన్ని వివరించాలి. అలాగే వారిపట్ల సానుభూతిని, ఏకీభావాన్ని వ్యక్తం చేయాలి. తద్వారా ఇస్లామీయ సందేశ కార్యం కొరకు మార్గాలు తెరచుకుంటాయి. వ్యవసాయం చేసే రైతులకు విత్తనాలను, ఎరువులను అందజేయడం, పొలాలకు సాగునీరును పంపుసెట్ల ద్వారా అందజేయడం మొదలయిన కార్యకలాపాల విషయంలో వారికి మన సహకారం అందజేయడం ఎంతో ప్రయోజనదాయకమవుతుంది.

ఆదివాసి సమాజంలోని విద్యాధికులకు చిన్న చిన్న ఇస్లామీయ పుస్తకాలను, ఉదాహరణకు 'శ్రేయస్కర మార్గం', ' మరణానంతర జీవితం', ' నిర్మాణం-విచ్ఛిన్నం', ఫోల్డర్లు మొదలయినవాటిని పంపిణీ చేయవచ్చు.

13. పీడిత, బలహీన వర్గాలు

భారతదేశంలో దళిత సోదరుల జనాభా 20 కోట్లకు మించి ఉంది. ఈ జనాభా శతాబ్దాలుగా పీడనకు, దోపిడీకి గురవుతూ వస్తోంది. వారు ఆత్మగౌరవం, స్వాభిమానం, మానవ సమానత్వాలను అన్వేషిస్తున్నారు. వారి స్థాయి జంతువుల కంటే హీనంగా దిగజార్చబడింది. అందుకై మతం, మత గ్రంథాలను ప్రాతిపదికలుగా చేసుకోవడం జరిగింది. రాజకీయ నాయకులకు కేవలం వారి ఓట్ల పట్ల, తమ అధికారం పట్ల మాత్రమే ఆసక్తి ఉంది. కానీ వారి నిజమైన సమస్యల పట్ల ఏమాత్రం ఆసక్తి లేదు.

వాస్తవానికి ఇస్లామీయ సందేశ కార్యాన్ని అన్ని వర్గాల్లోనూ, అన్ని సమాజాలలోనూ అందజేయాలి. కానీ ఇంత పెద్ద జన సముదాయాన్ని సందేశ ప్రదాత విస్మరించలేడు. అలాగే ఈ జన సముదాయంలో సందేశ కార్య నిర్వహణను ఆలస్యం చేయడం కూడా ఏమాత్రం అభిలషణీయం కాదు. వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ క్రింద పేర్కొనబడిన కార్యాలను ఈ జన సముదాయంలో కొనసాగించవచ్చు.

☆ వారిలోని సామాజిక బాధ్యులను, ప్రభావాత్మక వ్యక్తులను కలుసుకోవడం, వారితో సంబంధాలను పెంచుకోవడం

☆ వారి పట్ల సహజమైన శైలిలో సానుభూతిని వ్యక్తపరచడం, వారి సమస్యలను తీర్చడం పట్ల ఆసక్తిని ప్రదర్శించి సలహాలివ్వడం

☆ వారి రాజకీయ నాయకులను కలుసుకోవడం, సంభాషించడం

☆ వారి సామాజిక స్థాయిని పెంచేందుకై ఇస్లామీయ బోధనలకు, దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మహత్తర కార్యం గురించి పవిత్ర జీవిత నమూనా గురించి వివరించడం.

☆ వారి సాహిత్యకారులను కలుసుకోవడం, సంబంధాలను పెంచుకోవడం, 'కాంతి' లేదా ఏదయినా ప్రాంతీయ భాష పత్రికను వారి కొరకై వెలువరించడం, ఇస్లామీయ సాహిత్యాన్ని వారికి కానుకగా అందించడం.

☆ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర (రబీఉల్ అవ్వల్ మాసంలో), ఈద్ మిలాప్ మొదలయిన కార్యక్రమాలను వారి జనావాసాలలో, వాడలలో వారి తోడ్పాటుతో నిర్వహించడం. మన తరఫున సామూహిక భోజన ఏర్పాట్లు కావించడం

☆ మన వివాహ శుభ సందర్భాలకు, ఇతర ఉత్సవాలకు వారిని కుటుంబ సమేతంగా ఆహ్వానించడం

☆ వారి వాడల్లో లేదా జనావాసాలలో గ్రంథాలయాన్ని నెలకొల్పడం

☆ వారి జనావాసాలలో సామాజిక సేవా విభాగం సహకారంతో ఉచిత మెడికల్ సర్వీస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలి.

☆ పీడనకు గురవుతున్న వ్యక్తుల పట్ల, బస్తీల పట్ల, పరిస్థితుల పట్ల అవగాహనను కలిగి ఉంటూ వాటికి వ్యతిరేకంగా గళం విప్పడం. చట్టపరమైన సహాయాన్ని పొందేందుకై కృషి చేయడం, మానవ

హక్కుల సంస్థలను సంప్రదించడం, సందేశ ప్రదాతలు తమ తరఫున వీలయిన సహకారాన్ని అందించడం

☆ వారి వాడలు మరియు జనావాసాలకు సంబంధించిన పలు మౌలిక సమస్యలను పరిష్కరించేందుకై కృషి చేయడం. ఉదాహరణకు శుభ్రమైన త్రాగునీరు, ప్రాథమిక పాఠశాల స్థాపన, ఆరోగ్యానారోగ్యాలకు సంబంధించిన సమస్యలు మొదలయినవి.

14. లైబ్రరీలలో సందేశాత్మక గ్రంథాలను ఉంచడం

ప్రభుత్వ, ప్రభుత్వేతర గ్రంథాలయాల బాధ్యులను కలుసుకొని ఖుర్ఆన్ గ్రంథం, హదీసు గ్రంథాలు, దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై వ్రాయబడిన పెద్ద గ్రంథాలు, ఇస్లామీయ మౌలిక పరిచయాత్మక గ్రంథాలతో కూడిన సెట్‌ను గ్రంథాలయాలలో ఉంచేందుకై ఏర్పాట్లు చేయాలి. ఒకవేళ లైబ్రరీ ఇన్‌ఛార్జ్ వాటిని కొనుగోలు చేసేందుకై సిద్ధంగా లేని పక్షంలో స్పాన్సర్ల సహకారంతో అటువంటి ఏర్పాట్లను కావించాలి.

ఈ కార్యపు ప్రాధాన్యతకు సంబంధించిన ముఖ్యమైన కోణమేమిటంటే సత్యాన్వేషకులు ఖుర్ఆన్ అనువాద గ్రంథాన్ని, దైవప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రను లేదా ఇస్లాంను పరిచయం చేసే గ్రంథాలను అధ్యయనం చేయాలని అభిలషిస్తారు. పూర్వకాలంతో పోలిస్తే నేడు ఈ ఆసక్తి పెరుగుతూ పోతోంది. కానీ వారికి ఆ గ్రంథాలు లభ్యం కావు. అటువంటి సోదర భారతీయులకు లైబ్రరీలో ఆ గ్రంథాలు లభ్యం కాగలవు.

అప్పుడప్పుడూ లైబ్రరీకు వెళ్ళి ఖుర్ఆన్ గ్రంథం, ఇతర ఇస్లామీయ గ్రంథాలు ఉన్నాయో లేదో, సుమారుగా ఎంతమంది వ్యక్తులు వాటిద్వారా ప్రయోజనం పొందుతున్నారనే విషయాలను సమీక్షించుకుంటూ ఉండాలి. లైబ్రరీ బాధ్యునితో మంచి సంబంధాలను కొనసాగించడం ద్వారా ఈ కార్యాన్ని నిర్వహించవచ్చు.

15. కాన్ఫరెన్సులు, సెమినార్లు మరియు టీ.వీలలో చర్చాగోష్ఠులు

ప్రతి పెద్ద పట్టణంలోనూ అప్పుడప్పుడూ కాన్ఫరెన్సులు, సెమినార్లు, టీ.వీ ఛానెళ్ళలో చర్చాగోష్ఠులు నిర్వహించబడుతూ ఉంటాయి. జమాఅత్ నిర్వాహక వ్యవస్థ అటువంటి సందేశ ప్రదాతలను రూపొందించుకోవాలి లేదా తనకు చెందిన ఎవరయినా సమర్థుడయిన సందేశ ప్రదాతను అటువంటి కార్యక్రమంలో పాలుపంచుకునేందుకై పంపాలి. సందేశ ప్రదాత వాటిలో పాల్గొని తన భావాలను వెల్లడిస్తూ చర్చాగోష్ఠి లోని ఇతర భాగస్వాములతో భావాలను పంచుకుంటూ ఇస్లామీయ దృక్పథాన్ని పరిచయం చేయాలి. వివిధ దృక్పథాలను కలిగి ఉండే వ్యక్తులు అందులో పాలుపంచుకొని తమ భావాలను వెల్లడిస్తారు. ఇస్లామీయ సందేశ ప్రదాత కొరకు అది ఒక మంచి అవకాశం. కనుక దాని ద్వారా ప్రయోజనం పొందాలి. దానిద్వారా అతి తక్కువ సమయంలో వేలాదిమంది, లక్షలాది మంది వరకు సందేశ ప్రదాత తన సందేశాన్ని చేరవేయగలుగుతాడు.

16. ఆడియో కేసెట్, సి.డిలు

ఖుర్ఆన్ పఠనంతో, సంపూర్ణ ఖుర్ఆన్ అనువాదంతో కూడిన సి.డి.లు సందేశ కార్యంలో ఎంతో లాభదాయకమవుతున్నాయి. ప్రసంగాలతో, దైవ ప్రవక్త ముహమ్మద్ (స) జీవిత చరిత్రతో కూడిన, జమాఅత్ కేంద్రం ద్వారా లేదా జోన్ ద్వారా తయారుచేయబడిన ఆడియో కేసెట్లను, సి.డి లను పొంది స్థానిక సందేశ నిర్వాహక వ్యవస్థ కార్యకలాపాలలో వాటిని వినియోగించాలి. వాటిని కానుకగా అందజేయడంతో పాటు వివిధ సందేశ కార్యక్రమాలలో వాటిని వినిపించే / చూపించే ఏర్పాట్లు చేయవచ్చు.

ఖుర్ఆన్ ప్రవచనం, ఈద్ మిలాప్, పబ్లిక్ సీరత్ ప్రోగ్రామ్ (దైవప్రవక్త

ముహమ్మద్ (స) జీవిత చరిత్ర పై బహిరంగ సభ) మొదలయినవాటికి చెందిన ఆడియో లేదా వీడియో సి.డి లను తయారుచేయించవచ్చు. సి.డి ల విని యోగం దినదినప్రవర్ధమానమవుతోంది. ఇటువంటి ఆధునిక సాధనాల ద్వారా ప్రతి స్థానిక వ్యవస్థలోనూ పూర్తిగా ప్రయోజనం పొందేందుకై కృషి చేయాలి.

17. ఇంటర్నెట్ పై ఖుర్ఆన్

సాధారణంగా సందేశ గ్రహీతలలోనూ, ప్రత్యేకంగా ఉన్నత విద్యావంతుల్లోనూ సత్యాన్ని, అన్వేషించే తపన పెరుగుతూ పోతోంది. ఇస్లాంతప్ప మరే సిద్ధాంతమూ లేదా తత్త్వమూ లేదా మతమూ ఆ సత్యాన్వేషణ దాహాన్ని తీర్చజాలదు. ఇంటర్నెట్‌లో ఖుర్ఆన్‌ను అన్వేషించేవారి సంఖ్య ఇతోధికంగా పెరిగిపోతోంది. దానిద్వారా ప్రయోజనం పొందేందుకై క్రింద పేర్కొనబడిన కృత్యాలను నిర్వహించేందుకై కృషి చేయాలి.

1. ఖుర్ఆన్ మూలప్రతిని అనువాదంతో సహా ఇంటర్నెట్‌లోకి ప్రవేశపెట్టే ఏర్పాటు.
2. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర (సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ (ర) రచించిన 'సీరత్ కా పైగామ్ ', ' ఇదియే ఇస్లాం' పుస్తకాలు), ఎంపిక చేయబడిన హదీసులు (నేటి పరిస్థితులు మరియు సమస్యలకు సంబంధించినవి)
3. ఎంపిక చేయబడిన సందేశాత్మక పుస్తకాలను, ఉదాహరణకు ' శ్రేయస్కర మార్గం', 'ఇస్లామీయ జీవన వ్యవస్థ', ' సత్యధర్మం' మొద లయిన పుస్తకాలను ఇంటర్నెట్‌లోకి ప్రవేశపెట్టడానికి సంబంధించిన ఏర్పాట్లు కావించడం.
4. సందేశ సంబంధిత సాహిత్యం ద్వారా ఎంపిక చేయబడిన అంశాలతో క్రోడీకరించబడిన ఆకర్షణీయమైన, సముచితమైన వెబ్‌సైట్లను ప్రారం భించాలి. ఈ కార్యకలాపాలను జోనల్ స్థాయిలో నిర్వహించుకోవచ్చు.

పైన పేర్కొనబడిన కృత్యాల నిర్వహణలో సోదర భారతీయుల నుంచి సహకారం పొందాలి.

18. ముస్లిం సమాజాన్ని సందేశ కార్యం కొరకు సిద్ధం చేయడం

భారతదేశంలో 100 కోట్లకు మించిన సందేశ గ్రహీతలు ఉన్నారు. ఇంత పెద్ద జన సముదాయం వరకు ఇస్లాం సందేశాన్ని చేరవేయడం ఏ ఒక్క సంస్థకు గానీ, వ్యక్తికి గానీ సాధ్యమయ్యే విషయం కాదు. అసలు ముస్లిం సమాజపు ప్రధాన బాధ్యత సత్యధర్మమైన ఇస్లాం సందేశ ప్రచారమే అయిన కారణంగా ముస్లింలను ఇస్లామీయ సందేశ ప్రచార కార్యం కొరకు సిద్ధం చేయాలి. ఈ ముఖ్యమైన పని విషయంలో ఆలస్యం చేయడం ఎంతో నష్టదాయకమవుతుంది. ఈ కార్యాన్ని ప్రతిచోటా పూర్తి నిమగ్నతతో, ఆసక్తితో ప్రారంభించాలి. అందులో భాగంగా క్రింద పేర్కొనబడిన కార్యాలను నిర్వహించడం ఆవశ్యకం.

ఇస్లామీయ పండితులు, ఇమాములు, ప్రసంగీకులు, విద్యార్థులు, మేధావులు, వివిధ సంస్థల నాయకులు మరియు బాధ్యులలో ధర్మ సందేశ కార్యం పట్ల ఆసక్తిని జనింపజేయాలి. అలాగే సమస్త ముస్లిం ప్రజానీకంలోనూ ఈ ఆసక్తిని జనింపజేయాలి.

- ☆ వివిధ సందేశాత్మక కార్యక్రమాలలో ఉదాహరణకు వ్యక్తిగత కలయికల లోనూ, ప్రతినిధి బృందం రూపంలో జరిపే కలయికలలోనూ, సామూహిక కార్యకలాపాలలోనూ (ఈద్ మిలాప్, బహిరంగ సభ, ఖుర్ఆన్ ప్రవచనం, పబ్లిక్ సీరత్ ప్రోగ్రామ్ మొదలయినవి)
- ☆ ముస్లింలను ఆచరణాత్మకంగా పాల్గొనేలా చేయాలి. తద్వారా వారికి సందేశ కార్యపు అనుభవాలు ప్రాప్తమవుతాయి.

☆ సందేశానికి సంబంధించిన పలు కార్యకలాపాల కొరకు (ఉదాహరణకు 50 మంది వరకు ఎంపిక చేయబడిన భారతీయ సోదరులకు ఖుర్ఆన్ అనువాద గ్రంథం, దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర, ఇస్లామీయ సాహిత్యంతో కూడిన సెట్‌ను అందజేయడం లేదా 5 లైబ్రరీలకు సందేశ సంబంధిత సెట్‌ను చేరవేయడం, బుక్‌స్టాల్‌ను ఏర్పాటు చేయడం మొదలయినవి) ముస్లింల తరఫున స్పాన్సర్‌షిప్‌ను పొందడం

☆ వారాంతపు సమావేశాలు, నెలవారీ సమావేశాలు మరియు ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా 10 నుంచి 15 నిమిషాల పాటు సందేశాత్మక అనుభవాలను వెల్లడించే కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఈ సమావేశాలలో సాధారణ ముస్లిం ప్రజానీకం కూడా పాలుపంచుకునేలా చేయాలి. అలాగే ధర్మ సందేశ ప్రచార కార్యపు ప్రాధాన్యతను గురించి, ఆవశ్యకతను గురించి, ముస్లింలు నిర్వహించవలసిన సందేశాత్మక బాధ్యతలను గురించి వెల్లడించాలి.

☆ సందేశ కార్యం కొరకు ఉద్యుక్తులయ్యేలా ముస్లింలను ఉద్దీపింపజేస్తూ వారి మనోవైఖరిని సంస్కరించేందుకై పలు చిన్న పుస్తకాలను, గ్రంథాలను వారిచేత చదివింపజేయాలి. ఆ పుస్తకాలను కార్యకర్త ముందు స్వయంగా అధ్యయనం చేయాలి. ఆ తర్వాత ఎంపిక చేయబడిన ముస్లింలకు వాటిని పంపిణీ చేయాలి. వాటిని వారు చదివిన తర్వాత ఆ అంశం గురించి వారితో చర్చించాలి. అలాగే వారి నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు జవాబులివ్వాలి, అపోహలను దూరం చేసేందుకు ప్రయత్నించాలి.

1. 'ఇస్లాం కైసే ఫైలా' మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ (ర)
2. 'సాక్ష్యం మానవాళి సమక్షంలో' మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ (ర)

3. 'నబీ కరీమ్ (స) కీ దావతీ సర్‌గర్మియాఁ ఔర్ హమారీ జిమ్మేదారియాఁ' (దైవప్రవక్త (స) సందేశ సరళి మన బాధ్యతలు) మతీన్ తారిఖ్ బాగ్‌పతీ
4. 'ముసల్మాన్ ఔర్ దావతె ఇస్లాం' మౌలానా సద్రుద్దీన్ ఇస్లాహీ
5. 'దావతె హఖ్ ఔర్ గైర్ ముస్లిం' (సత్య సందేశం ముస్లిమేతరులు)మతీన్ తారిఖ్ బాగ్‌పతీ
6. 'ఇస్లామీయ ఉద్యమం–తోటి సోదరులు' మౌలానా సయ్యద్ హామిద్ అలీ
7. 'ఇస్లాం పిలుపు' మౌలానా సయ్యద్ జలాలుద్దీన్ అన్సర్ ఉమ్రీ
8. 'ఇస్లాం ఏక్ దీనీ దావత్' మౌలానా సయ్యద్ జలాలుద్దీన్ అన్సర్ ఉమ్రీ
9. 'గైర్ ముస్లిమోఁ మే తాల్లుఖాత్ ఔర్ ఉన్‌కే హుఖూఖ్' మౌలానా సయ్యద్ జలాలుద్దీన్ అన్సర్ ఉమ్రీ
10. 'దావతె దీన్ ఔర్ ఉస్‌కా తరీఖయెకార్' మౌలానా అమీనుల్ హసన్ ఇస్లాహీ
11. 'దళిత్ సమస్య జడ్ మే కౌన్' ఇన్‌తెజార్ నయీమ్
12. 'డాక్టర్ అంబేద్కర్ ఔర్ ఇస్లామ్' ఆర్. ఎస్. విద్యార్థి

సందేశ ప్రదాతలకు అందించే శిక్షణ

ధర్మ సందేశ ప్రచార కార్యం కొరకు ప్రతి ప్రాంతంలోనూ కేవలం ముగ్గురు లేదా నలుగురు సందేశ ప్రదాతలు ఏమాత్రం సరిపోరు. జమాఅత్ సంబంధీకులందరూ (స్త్రీ పురుషులు) సందేశ ప్రదాతలుగా రూపొంది సందేశాత్మక శైలిలో తమ బాధ్యతలను నిర్వహించడం ఎంతో అవసరం. అలాగే ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తులు సందేశాత్మక వైఖరిని అవలంబించాలి. ధర్మ సందేశ ప్రచార కార్యనిర్వహణ ఫలితంగా అల్లాహ్ తోడ్పాటు వల్ల చేకూరే

విజయాలను నేడు ఎవరూ అంచనా వేయలేరు. సందేశ కార్య సాధకుల కొరకు పరలోక సాఫల్యానికి సంబంధించిన శుభవార్త కూడా అందజేయబడింది. నిజమైన సాఫల్యమయితే అల్లాహ్ ప్రీతిని, పరలోక సాఫల్యాన్ని పొందడమే.

100 కోట్లకు మించిన సంఖ్యలో ఉన్న సందేశ గ్రహీతలకు ధర్మ సందేశాన్ని చేరవేసేందుకై సందేశ కార్యం ఎంత వేగంగా కొనసాగాలి? మానవ వనరులతో పాటు మన ఇతర వనరులకు, సామర్థ్యాలకు చెందిన ఎంత భాగం ఈ మార్గంలో వినియోగించబడాలి? అనే విషయాలను గురించి మనం కొంచెం ఆలోచించాలి. వాస్తవానికి సత్యధర్మ సందేశ కార్యపు బాధ్యతల నెరవేర్పు ముస్లిం సమాజానికి చెందిన అన్ని పనుల్లోనూ ప్రథమ ప్రాధాన్యత కలది.

జోనల్ స్థాయిలో సందేశ కార్యం కొరకు సందేశ ప్రదాతలను రూపొందించడానికి వారికి శిక్షణను అందించడానికి సంబంధించి తక్షణం దృష్టిని సారించవలసిన ప్రధానమైన కార్యక్రమాలు క్రింద పేర్కొనబడు తున్నాయి :

☆ ప్రత్యేకమైన సందేశ ప్రదాతలను సిద్ధం చేయడం.

☆ తాత్కాలిక సందేశ ప్రదాతలను సిద్ధం చేయడం

☆ ఫీల్డ్ వర్కర్లను తయారుచేయడం

జీ ఇస్లామీయ పండితుల కొరకు సందేశాత్మక శిక్షణా సమావేశాలు

☆ మసీదుల ఇమాములు, మసీదుల నిర్వాహకుల కొరకు సందేశాత్మక శిక్షణా సమావేశాలు

☆ మహిళల కొరకు సందేశాత్మక శిక్షణా సమావేశాలు

☆ విద్యార్థులు మరియు యువకులకు సందేశాత్మక శిక్షణను అందించేందుకై సమ్మర్ క్యాంపులు, సమావేశాల నిర్వహణ

☆ విద్యార్థినులు మరియు ముస్లిం బాలికలకు సందేశాత్మక శిక్షణను అందించేందుకై సమ్మర్ క్యాంపులు, సమావేశాల నిర్వహణ

సందేశ ప్రదాతలను రూపొందించడం

1. సందేశ కార్య నిపుణులు

'సందేశ కార్య నిపుణులు' అంటే ఫీల్డ్ వర్క్‌లో నైపుణ్యం గల సందేశ ప్రదాతలయి ఉండటంతో పాటు సందేశ ప్రదాతలకు శిక్షణను సైతం అందించగల సందేశ ప్రదాతలు. ఈ దృష్ట్యా అటువంటి సందేశ ప్రదాతలను రూపొందించే విషయంలో, శిక్షణ ఇచ్చే విషయంలో ఎక్కువగా శ్రద్ధ వహించ వలసిన అవసరముంది. కనుక వారు క్రింది లక్షణాలను, సామర్థ్యాలను కలిగి ఉండేలా కృషి చేయాలి.

వారు...

1. సందేశ సంబంధిత ఖుర్‌ఆన్ బోధనల పట్ల, దైవప్రవక్త సంప్రదాయం (సున్నత్) పట్ల ఎక్కువగా అవగాహన కలవారయి సందేశం ప్రాధాన్యత, ఆవశ్యకత, ధర్మశాస్త్రపరంగా దాని స్థాయి, సందేశ విధానం, సందేశ శైలి, సందేశమందించేందుకు దోహదపడే సాధనాలు, దైవప్రవక్తల సందేశ విధానం మొదలయినవాటి పట్ల ఎక్కువగా అవగాహన కలవారయి ఉండాలి.
2. భారతదేశంలో ఇస్లామీయ సందేశ ప్రచారానికి సంబంధించిన చరిత్ర, దాని వివిధ దశల పట్ల అవగాహన కలవారయి ఉండాలి.
3. హిందూయిజమ్, ఇతర మతాలు, విశ్వాసాలు, సిద్ధాంతాలు, తత్త్వాలు, భావజాలాలు మొదలయినవాటిని క్రమం తప్పకుండా అధ్యయనం చేసేవారయి ఉండాలి.
4. భారతీయ మతాల చరిత్ర పట్ల, అలాగే హిందూమతంలో మార్పులూ చేర్పులకు కారణభూతమయిన ఉద్యమాల పట్ల, వ్యక్తుల పట్ల, ప్రధానమైన ప్రయత్నాల పట్ల అవగాహన కలవారయి ఉండాలి.

5. ధర్మ సందేశ కార్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించ గలిగేవారయి, సందేశ గ్రహీతల అపోహలను, అపార్థాలను, అభ్యంత రాలను దూరం చేయగలవారయి ఉండాలి.

6. సన్మార్గాన్ని పొందినవారికి సంబంధించిన సమస్యల పట్ల అవగాహన కలిగి వాటిని పరిష్కరించగలవారయి ఉండాలి.

ఒక్కమాటలో చెప్పాలంటే సందేశ కార్య నిపుణులు ఫీల్డ్‌లో పనిచేసే సందేశ ప్రదాతలయి ఉంటారు. అలాగే వారు సందేశాత్మక కార్యకలా పాలను పర్యవేక్షిస్తారు. మార్గదర్శకత్వాన్ని అందజేస్తారు. మతాలకు సంబంధించి వారి అధ్యయనం ఎంతో లోతయినదిగా ఉంటుంది. వారు ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌లపై సునిశిత దృష్టిని కలిగి ఉంటారు. అలాగే సందేశ కార్యానికి సంబంధించి జమాఅత్ సంబంధీకులకు శిక్షణను అందించగలుగుతారు.

2. ప్రత్యేక సందేశ ప్రదాతలు

ఏదయినా ప్రత్యేకమైన సందేశాత్మక కార్యక్రమమేమీ లేకుండానే ఏ వ్యక్తులయితే దైనందిన జీవితంలో సందేశ కార్యానికి సంబంధించి ఏదో ఒక పని చేస్తూ ఉండే జోన్‌కు చెందిన వ్యక్తులలో నుంచి సందేశానికి సంబంధించిన సాధారణ స్థాయిని మించిన స్థాయిలో నియమబద్ధమైన ప్రోగ్రామ్‌కు అను గుణంగా కొన్ని రోజులపాటు పూర్తి ఏకాగ్రతతో రాత్రింబవళ్ళూ సందేశ కార్యంలో నిమగ్నులయ్యే వ్యక్తులను ఎంపిక చేసుకోవాలి. అటువంటి ప్రత్యేక మైన సందేశ ప్రదాతలు సందేశ గ్రహీతల భాషను ఎరిగినవారయి ఉంటారు. అలాగే వారు సోదర భారతీయుల విడిది ప్రాంతాలను ఎంపిక చేసుకొని ప్రణాళికాబద్ధమైన ప్రోగ్రామ్‌కు అనుగుణంగా వాటిలో వ్యాపిస్తారు. 10, 15, 20 రోజులను అవసరానికి అనుగుణంగా వారు సందేశ కార్యం కొరకై కేటా యిస్తారు. సందేశ గ్రహీతలను కలుసుకొని వారితో సందేశ సంబంధిత

సాహిత్యం అందించబడుతుంది, సంభాషించడం జరుగుతుంది, ఇస్లాం గురించి పరిచయం చేయడం జరుగుతుంది. సందేశ గ్రహీతల తరఫు నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు (అభ్యంతరాలకు) ఆహ్వానం పలకడం జరుగుతుంది. అత్యుత్తమ శైలిలో ప్రశ్నలకు సంతృప్తికరమైన రీతిలో సమాధానాలిచ్చేందుకు, అభ్యంతరాలను, అపార్థాలను దూరం చేసేందుకు కృషి చేయడం జరుగుతుంది. ఈ కార్యం కొరకు వివిధ ప్రాంతాల్లో ఎంపిక చేయబడిన సందేశ ప్రదాతల సమావేశాలు ఏర్పాటు చేయబడతాయి. అక్కడ సందేశ కార్యపు పూర్తి కార్యాచరణా ప్రణాళికకు సంబంధించిన సలహాలు ఇవ్వబడతాయి. అలాగే ఏర్పడటానికి అవకాశమున్న సమస్యలను, అడ్డంకులను, దూరదృష్టితో గ్రహించి వాటిని పరిష్కరించేందుకై సూచనలు ఇవ్వబడతాయి. ఫీల్డ్ లోకి వెళ్ళడానికి ముందు ఈ మార్గంలో వివేకం, సహనం, ఓర్పు మొదలయినవాటి గురించి ప్రస్తావించడం జరుగుతుంది. అలాగే అల్లాహ్‌ను సహాయం కొరకు వేడుకోవడం జరుగుతుంది. ఈ కార్యంలో వీలయినంత వరకు జమాఅత్ స్థానిక నిర్వాహక వ్యవస్థ నుంచి సహాయాన్ని పొందేందుకై పూర్తిగా కృషి చేయడం జరుగుతుంది. సందేశ గ్రహీతలను కలుసుకొని సంభాషించిన తర్వాత స్వస్థలానికి తిరిగి వచ్చి వారి పేర్లు, చిరునామాలు, స్థితులు, ప్రతిస్పందనలు మొదలయినవాటికి సంబంధించిన క్లుప్తమైన వివరాలను సంబంధిత సందేశ ప్రదాతలు వ్రాసుకొని తమ వద్ద ఉంచుకుంటారు. తద్వారా ఆ సందేశ గ్రహీతలను తిరిగి కలుసుకోవడంలో సౌలభ్యముంటుంది. వీలయినంత వరకు సందేశ గ్రహీతలను కలుసుకున్నప్పుడు వారిలో ఉన్న ఇస్లామీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలనే ఆసక్తిని గమనించిన తర్వాత వారికి జోన్‌కు చెందిన పోస్టల్ లైబ్రరీతో అనుసంధానింపజేయాలి.

ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా కొనసాగించాలి. ప్రతి ఏటా ఇటువంటి ప్రత్యేకమైన సందేశ ప్రదాతల సంఖ్యను పెంచేందుకై పూర్తిగా కృషి చేయాలి.

దేశమంతటా సందేశ కార్యం కొరకు సంభావ్యతలు మరియు ఆచరణాత్మక సందేశం కొరకు అవకాశాలు విస్తృతంగా ఉన్నప్పటికీ సందేశ కార్యక్షేత్రంలో చాలా తక్కువ స్థాయిలోనే కార్యనిర్వహణ కొనసాగుతోంది. అయితే పైన పేర్కొనబడిన కృషి వల్ల కొన్ని సంవత్సరాలలోనే ఇన్‌షా అల్లాహ్ ఈ లోటు చాలావరకు పూరించబడుతుంది. జోన్‌ల స్థాయిలో ఈ కార్యం ఒక్కసారిగా లేదా వేర్వేరు తేదీలలో పలు పట్టణాలలోనూ, గ్రామాలలోనూ, ప్రాంతాలలోనూ నిర్వహించబడుతుంది. దాని పరంపర సంవత్సరమంతా కొనసాగుతుంది.

3 . ఫీల్డ్ వర్కర్లు

'ఫీల్డ్ వర్కర్లు' అంటే సందేశం పట్ల తపనను, ఆసక్తిని కలిగి ఉంటూ ఆచరణాత్మకంగా పని చేస్తూ ఉండే, సందేశ గ్రహీతల భాష పట్ల అవగాహన కలిగి ఉండే, ఎక్కువగా సమర్థులు, విద్యాధికులు కానప్పటికీ సందేశ సంబం ధిత వివేకం, నిజమైన కార్యాచరణా విధానం పట్ల ఆచరణాత్మకంగా అభిమానాన్ని కలిగి ఉండే కార్యకర్తలయి ఉంటారు. అటువంటి కార్యకర్తలకు వైజ్ఞానికంగా, సైద్ధాంతికంగా, మానసికంగా తర్ఫీదునివ్వవలసిన అవసరం ఏర్పడుతుంది.. వారు మంచి సందేశ ప్రదాతలు కాగలుగుతారు. సందేశ రంగంలో తమ ప్రస్తుత స్థితి కంటే ఉన్నతంగా ఎదగగలుగుతారు. మరొకవైపు ప్రతి జోన్‌లోనూ అటువంటి ఫీల్డ్ వర్కర్ల సంఖ్యను క్రమానుగతంగా పెంచుతూ పోవలసిన అవసరం ఎంతో ఉంది. చివరకు జోన్‌లో గుర్తించదగిన సంఖ్యలో కార్యకర్తలు సందేశ కార్యన్ని ఫీల్డ్ లో ఉత్తమ రీతిలో నిర్వహించగలగాలి.

అన్నింటికంటే ముందు పేర్కొనబడిన విశిష్టతలను కలిగి ఉండే కార్య కర్తల జాబితాను జోన్ జిల్లా స్థాయిలో రూపొందించుకోవాలి. ఆ తర్వాత రెండు రోజుల కార్యక్రమాన్ని రూపొందించాలి. ఆ కార్యక్రమంలో భాగంగా రెండు రోజులు ఉదయం ఒక గంట వైజ్ఞానిక, సైద్ధాంతిక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

☆ ఒక గ్రూప్ లీడర్‌ను నియమించాలి. ఆ తర్వాత ముగ్గురు ముగ్గురు చొప్పున గ్రూపులను రూపొందించాలి.

☆ ఒక స్థానిక కార్యకర్త ప్రతి గ్రూపుతో పాటు ఉండాలి.

☆ ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు నిరంతరాయంగా వారు సోదర భారతీయులను కలుసుకొని సందేశానికి సంబంధించిన సంభాషణను కొనసాగించాలి, ఫోల్డర్లను లేదా ఒక పుస్తకాన్ని అందించాలి. అలాగే అదేరోజు సాయంత్రం ఒక సామూహిక ప్రసంగ కార్యక్రమానికి వారిని ఆహ్వానించాలి. సాయంత్రం జమాఅత్ బాధ్యులెవరయినా ప్రసంగించాలి. అలాగే ఒక బుక్‌స్టాల్‌ను కూడా నెలకొల్పాలి. సందేశ కార్యం కొరకు వెళ్ళే సందర్భంలో గ్రూపులకు ఆవశ్యక మార్గదర్శక సూత్రాలను, సలహాలను అందజేయాలి. వారు తిరిగి వచ్చిన తర్వాత గ్రూప్ లీడర్ క్లుప్తమైన అంశాలతో తన నివేదికను అందజేయాలి. అలాగే జమాఅత్ బాధ్యులు దానిని సమీక్షించి మార్గదర్శకత్వాన్ని అందజేయాలి. ఈ పనిని ఒకటి లేదా మూడు రోజులపాటు చేయవచ్చు. చివరిరోజు ముగింపు ప్రసంగంతో కార్యక్రమం ముగుస్తుంది.

ఫీల్డ్ వర్కర్ల సంఖ్యను క్రమానుగతంగా పెంచేందుకై జోన్‌లో ఒకటికి మించిన సంఖ్యలో కేంద్రాలను నెలకొల్పి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రతి 6 నెలలకొకమారు వివిధ పట్టణాలను కేంద్రాలుగా చేసి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలి.

సందేశ గ్రహీతలను తిరిగి పలుమార్లు కలుసుకునే కార్యాన్ని కార్య క్రమంలో పాల్గొన్నవారు తమ తమ ప్రాంతాల్లో జమాఅత్ స్థానిక నిర్వాహక వ్యవస్థ ఆధ్వర్యంలో స్థానికంగా ఉండే జమాఅత్ శ్రేయోభిలాషులను, ముస్లిం లను తోడ్కొని నిర్వహించాలి.

కేవలం జమాఅత్ సంబంధీకులకు మాత్రమే సందేశాత్మక శిక్షణను అందించే కార్యక్రమాలను నిర్వహిస్తే సరిపోదు. ముస్లిం సమాజాన్ని సందేశ కార్యం కొరకు సిద్ధం చేయడం కూడా అవసరమే. అందులో భాగంగా సామాన్య ముస్లిం ప్రజానీకం కొరకు సందేశాత్మక శిక్షణా కార్యక్రమాలను జమాఅత్‌కు చెందిన ప్రతి నిర్వాహక వ్యవస్థలోనూ నిర్వహించాలి.

4. ఇస్లామీయ పండితుల సమావేశాలు

జమాఅత్ కు చెందిన యూనిట్లలో, ముఖ్యంగా పెద్ద నగరాలలో స్థానిక స్థాయిలోనూ, జోన్‌కు చెందిన వివిధ సెంటర్లను నెలకొల్పి సందేశ కార్యం పట్ల ఆసక్తి గల ఇస్లామీయ పండితులతో ఒకటి లేదా రెండు రోజుల సమావేశాలను నిర్వహించాలి. కార్యక్రమం ద్వారా ప్రభావవంతమైన రీతిలో ఖుర్‌ఆన్, హదీసుల పాఠాలను, ప్రసంగాల ద్వారా ధర్మ సందేశ ప్రచార ప్రాధాన్యత, ఆవశ్యకత మరియు ప్రయోజనాన్ని గురించి వివరించాలి. కార్యక్రమం చివర ఇస్లామీయ పండితుల ప్రతిస్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలి. అలాగే జమాఅతె ఇస్లామీ హింద్‌కు చెందిన సందేశాత్మక కృషులను గురించి పరిచయం చేయాలి. కొన్ని పుస్తకాలను కానుకగా ఇవ్వాలి. ఒక సంవత్సరం తర్వాత తిరిగి అటువంటి సమావేశాన్ని నిర్వహించాలి.

5. మసీదుల ఇమాములు, ప్రసంగీకులు, నిర్వాహకులు

పేర్కొనబడిన విధానంలో సందేశాత్మక శిక్షణా సమావేశం నిర్వహించబడాలి. ముస్లిం సమాజానికి చెందిన ఈ ముఖ్యమైన వర్గాలలో కేవలం సంవత్సరానికొకమారు సమావేశం నిర్వహించడంతో సరిపుచ్చుకోకుండా వాటితో నిరంతరాయంగా సంబంధాన్ని కొనసాగించాలి. జుమా ప్రసంగాలు, ఈదుల్ ఫితర్, ఈదుల్ అజ్‌హా, నికాహ్ సమావేశం మొదలయిన సందర్భాలలో ధర్మ సందేశ ప్రచారపు కార్యనిర్వహణ కొరకు ముస్లింలను ప్రేరేపించడం,

అలాగే దాని శ్రేష్ఠతను, ప్రాధాన్యతను, ప్రాపంచిక మరియు పారలౌకిక శుభాల గురించి వెల్లడించడం జరుగుతుంది.

6. సామాన్య ముస్లిం ప్రజానీకం కార్యక్రమాలు

సామాన్య ముస్లిం (స్త్రీ పురుష) ప్రజానీకానికి ఇస్లామీయ సందేశ కార్యపు శిక్షణాకార్యక్రమాలను స్థానిక యూనిట్లలో నెలకొకసారి లేదా సముచిత కాల వ్యవధులలో నిర్వహించవచ్చు. ఇస్లామీయ సందేశకార్యపు బాధ్యతను వివరించే పుస్తకాలను, ఫోల్డర్లను పంపిణీ చేయాలి.

7. విద్యార్థి, యువకుల కార్యక్రమాలు

విద్యార్థులు మరియు యువకులకు ఇస్లామీయ సందేశ శిక్షణా కార్యక్రమంగా సమ్మర్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలి లేదా సెలవులలో పైన పేర్కొనబడిన విధానం ప్రకారం 3 నుంచి 5 రోజుల సమావేశాలను, క్యాంపులను నిర్వహించాలి.

8. మహిళల ప్రత్యేక కార్యక్రమాలు

ముస్లిం విద్యార్థినులు మరియు యువతులకు ఇస్లామీయ సందేశ శిక్షణా కార్యక్రమంగా సమ్మర్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలి లేదా సెలవులలో పైన పేర్కొనబడిన విధానం ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలి.

అదే విధంగా విద్యావంతులైన, సమర్థులయిన మహిళలకు ఇస్లామీయ సందేశ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి.

నోట్ : ముస్లింల కొరకు ఎన్ని కార్యక్రమాలయితే సూచించబడ్డాయో వాటి వైజ్ఞానిక, సైద్ధాంతిక స్వభావం మతాల తులనాత్మక అధ్యయనం, సందేశ శైలీవిధానాలు, సందేశ గ్రహీతల మానసిక ధోరణులు, వైఖరులు మొదలయిన వాటిని దృష్టిలో ఉంచుకొని రూపొందించినట్టిది.

రెండు మూడు సంవత్సరాలపాటు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి ఆచరణాత్మక కార్యక్షేత్రానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించాలి. సార్వత్రికంగా జమాఅత్ బాధ్యులు మరియు సంబంధీకులు పూర్తిగా శక్తిమంతమై ముస్లింలలో ఇస్లామీయ సందేశకార్యం కొరకు సంసిద్ధమయ్యే స్వభావాన్ని జనింపజేసేందుకై ముస్లింలలో అత్యధికులు సందేశ ప్రదాతలుగా రూపొంది ఆచరణాత్మకంగా చైతన్యవంతులయ్యేంత వరకు, ఇస్లాం మన దేశంలో పరిశోధించదగిన అంశంగా, చర్చనీయాంశంగా మారిపోయేంత వరకు కృషి చేయవలసిన తరుణమిది.

ముస్లింలకు మరొక కోణంలో మానసిక శిక్షణను అందించవలసిన అవసరముంది. వారు సత్యధర్మాన్ని గుర్తించి, స్వీకరించి, సన్మార్గగాములయి పురోగమించే స్త్రీపురుషులను సంతోషపూర్వకంగా స్వాగతించేలా, వారికి అన్నిరకాలుగానూ సహాయమందించేలా, వారి పట్ల సానుభూతి, ప్రేమ, నిర్మలత్వం, ఇస్లామీయ సౌభ్రాతృత్వం మొదలయినవాటితో కూడిన వైఖరిని అవలంబించాలి.

సత్యధర్మమైన ఇస్లాంను స్వీకరించినవారి కొరకు ఎక్కడయినా ఇస్లామీయ బోధనలను అందజేసేందుకై, ధార్మిక శిక్షణను అందజేసేందుకై ఏర్పాట్లు కావించవలసిన అవసరం ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో వైవాహిక సమస్యలను, మరికొన్ని సందర్భాలలో ఆర్థిక సమస్యలను, నివాస సంబంధిత సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అటువంటి సందర్భాలన్నింటి కొరకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు ఆయన సహచరుల జీవితఘట్టాలలో మనకు మార్గదర్శకత్వం ప్రాప్తమవుతుంది. ముస్లింలు ఆ మార్గదర్శకత్వానికి అనుగుణంగా నడచుకోవాలి. ఎందుకంటే అది ఇహలోక సౌభాగ్యానికి, పారలౌకిక ముక్తిని పొందేందుకు దోహదపడే సాధనం.

మక్కా నుంచి మదీనాకు హిజ్రత్ చేసిన తర్వాత దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ముహాజిర్లు మరియు మదీనాకు చెందిన అన్సార్ల మధ్య

సోదరబంధాన్ని ఏర్పరచి వారిని పరస్పరం సోదరులుగా మార్చివేశారు. మదీనాకు చెందిన అన్సార్లు మక్కా నుంచి వచ్చిన ముహాజిర్లను నిజమైన సోదరులుగా చేసుకున్నారు. వారి పట్ల ప్రేమానురాగాలు మరియు సోదరభావానికి సంబంధించిన ప్రఫుల్లమయిన నమూనాలను వదిలారు, వ్యాపారం, నివాసాలు, ఆస్తులు, అన్నపానీయాలు మొదలయినవాటిలో వారిని తమ భాగస్వాములుగా చేర్చుకున్నారు. ఈ నమూనా వెలుగులో సన్మార్గాన్ని పొంది పురోగమించేవారితో ముస్లింలు సంబంధాలను నెలకొల్పుకోవలసిన అవసరముంది. ఇస్లాం అగ్ర, నిమ్న కులాలు మరియు జాతి భేదాల ప్రాతిపదికన జరిగే మానవ విభజనకు, అసమంజసమైన రిజర్వేషన్లకు పూర్తిగా వ్యతిరేకం.